ప్రజాశక్తి

Vol. 1, no. 11

(Aug. 26, 1942)

బెజవాడ, 1942

Record no. 683

Prajāśakti

Vol. 1, no. 11

(Aug. 26, 1942)

Bejavāḍa, 1942

10 పేజీలు : 0-1-6 PRAJA SAKTI Regd. No. M. 4486

చందావివరాలు	
సం॥ చందా	4-0-0
అర్ధసం॥ ,,	2-0-0
విడిప్రతి	0-1-6

ప్రజాశక్తి

అడ్వర్టైజుమెంటు రేట్లు	
పూర్తిపేజి	35-0-0
అరపేజి	18-0-0
పావుపేజి	10-0-0
కాలం అంగుళం	0-12-0

సంపాదకవర్గం:
మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు) : : కంభంపాటి సత్యనారాయణ
పుచ్చలపల్లి సుందరయ్య : తమ్మల వెంకటాద్రిమయ్య : చలసాని వాసుదేవరావు

అంతర్జాతీయ పార్టీశాఖ
భారత కమ్యూనిస్టు పార్టీ
ఆంధ్రకమిటీ పత్రిక

సంపుటి 1 | బుధవారం 26-8-42 బెజవాడ | సంచిక 11

మన రాజకీయాలు

చెలరేగే ప్రజల ఆవేశం

దేశంలో బ్రిటిష్‌నిరంకుశాధికార వర్గం ప్రవేశపెట్టిన నిర్బంధవిధానంపట్ల ప్రజలు ఆవేశపరవశులై, సామ్రాజ్యవాదం యెడల తమకుగల క్రోధాగ్నిని అన్నివైపుల వ్యాపింప జేస్తున్నారు. మధ్యపరగణాలలో రాంటేక్, చీమూర్ వగైరా ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలను తగలపెట్టి, కొందరు పోలీసు ఉద్యోగస్థుల్ని చంపివేశారట. దేవకోటలో కోర్టులు తగులపెట్టబడ్డాయి. పుదుక్కోటలో మెయిల్‌బస్సును దోచుకున్నారు. పెరియాకులంలో పోస్టాఫీసుపై పడి, రికార్డులు నాశనంచేశారు. భీమవరం, అత్తిలి, రేలంగి రైల్వేస్టేషన్లు ధ్వంసం చేయబడినాయి. ఇలాగే ఇంకా అనేక ప్రాంతాల నుంచి వార్తలు వస్తున్నాయి.

ప్రభుత్వ నిర్బంధ విధానం

కాని, తాత్కాలికావేశంతో ప్రజలు యిట్టి అరాజకచర్యలలో పాల్గొనడంవల్ల నష్టమేగాని లాభం కనబడుటలేదు. ఈ చర్యలను సాకుగా తీసుకొని, నిరంకుశాధికారవర్గం ఇంకా క్రూర నిర్బంధవిధానానికి దిగి, క్రొత్తక్రొత్త ఆర్డినెన్సులతో జప్రజలను అణచివేయడానికి పూనుకొంటూంది. అట్టి చర్యలు జరిగిన ప్రతిచోట ప్రజలపై పోలీసులు తుపాకులు కాల్చడంవల్ల ఎంతోమంది హతులౌతున్నారు. ఇంకా అనేకమందికి గాయాలు తగిలి బాధపడుతున్నారు. ప్రజలలో క్రమక్రమముగా భయోత్పాతం వ్యాపించుతోంది.

ఆర్డినెన్సుల పరిపాలన

మధ్యపరగణాలలో కొన్ని ప్రాంతాలలో జరిగిన దౌర్జన్య చర్యలకు ప్రతీకారంగా, ప్రభుత్వం క్రొత్తగా జారీచేయబడిన ఆర్డినెన్సును విరివిగా అమలుపరచుతోంది. రాంటేక్ ప్రాంత ప్రజలపై రు 30,000 లు జుల్మానా విధించింది. చీమూర్ ప్రాంత ప్రజలపై 50 వేలు, అష్టీ ప్రాంతవాసులపై రు 50 వేలు జుల్మానాలు విధించబడ్డాయి. మన మద్రాసు రాజధానిలో కూడా యీ ఆర్డినెన్సు అమలుపర్చడం కొరకు జిల్లాకలెక్టర్లు రిపోర్టులు పంపవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడ్డాయి.

రైల్వేఆవరణలలో తిరిగితే

సంయుక్త పరగణాల ప్రభుత్వం ఒక క్రొత్త ఉత్తరువును జారీచేసింది. దానిప్రకారం ప్రభుత్వోద్యోగులు, రైల్వే అధికారులు, నిజంగా ప్రయాణంచేసే ప్రయాణీకులు తప్ప యితరు లెవరూ రైల్వేఆవరణలలో తిరుగరాదు. అలా తిరిగితే, 3 సం॥ల వరకూ కఠినశిక్ష విధించవచ్చును. ఒకవ్యక్తి నిజంగా ప్రయాణం చేస్తున్నాడో, లేక రైల్వేపట్టాలు తొలగించడం కొరకు వెళ్తున్నాడో నిర్ణయించేది పోలీసులు. వారు ఈఆర్డరును అమలుపర్చడంలో తమ అధికారాన్ని దుర్వినియోగించడం జరుగుకుంది. ఇట్టి దేశరక్షణకార్యాలు ప్రజల సహకారం లేనిదే జయప్రదం కావు. ఇందుకు ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వం ఉండాలి. అంతే గాని, పోలీసులకు విడిచిపెడితే ప్రజల ఉద్రేకం యింకా ఎక్కువవుతుంది.

అట్టి నేరస్థులను పట్టియిచ్చినవారికి 1000 రూపాయలు బహుమానం యిస్తామంటూ సంయుక్త పరగణాల ప్రభుత్వం ప్రకటన చేసింది. ప్రజలు ఆవేశపూరితులై వున్నంత కాలం, ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొనకుండా ఉన్నంతకాలం, యీ బహుమానాలవల్ల ప్రయోజనం వుండదు.

కేంద్రప్రభుత్వం క్రొత్త ఆర్డినెన్సులు

ఢిల్లీ కేంద్రప్రభుత్వం మళ్ళీ రెండు ఆర్డినెన్సులు జారీచేసింది. మొదటి ఆర్డినెన్సుప్రకారం అరాజక పరిస్థితులు తీవ్రరూపం దాల్చినప్పుడు అట్టి నేరాలను విచారించడానికి స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయబడతాయి. రెండవ ఆర్డినెన్సుప్రకారం, బ్రిటిష్ ఇండియా రక్షణకుగాని, ప్రజాశాంతికిగాని, యుద్ధనిర్వహణకుగాని, లా-ఆర్డర్లకుగాని ప్రధాన సరఫరాలేక సౌకర్యసంస్థలకుగాని, భంగంవాటిల్లేపనులు చేస్తే, ఆ ప్రదేశాల ప్రజలందరిపై జుల్మానాలు విధించబడతాయి. ముఖ్యంగా యీ రెండవ ఆర్డినెన్సును అమలుపరచడంలో అధికార దుర్వినియోగానికి చాలా అవకాశం వుంటుంది.

కర్మాగారాలలో మిలటరీ

డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుకు ఇండియా ప్రభుత్వం ఒక సవరణచేసింది. దానిప్రకారం ప్రభుత్వంచే పరిగణింపబడు ప్రధాన పరిశ్రమలలో కార్మికులు సమ్మెలు మొదలైన చర్యల ద్వారా యుద్ధప్రయత్నాలకు నష్టం కలిగించకుండా మిలటరీదళాలు నియమించబడవచ్చును. ఇందుకు వారికి ప్రత్యేకమైన తరిఫీదు కూడా యిస్తారట.

మరొక ఆర్డినెన్సు ప్రకారం, రైల్వేకార్మికులచే చట్టరీత్యా పని చేయించవలసిన గంటల పరిమితిని అతిక్రమించి, ఎన్నిగంటలైనా చేయించవచ్చును.

రష్యాలో కార్మికులు రోజు 1కి గం 18,20ల చొప్పున కూడా తమ దేశరక్షణ నిమిత్తం పని చేస్తున్నారు. ఇంగ్లండు, అమెరికాలలో ప్రభుత్వాలు కొన్ని సదుపాయాలు కల్పించడమే కాకుండా, కార్మికులే ఉత్సాహంతో ఎక్కువ గంటలు పనిజేస్తున్నారు. వీరు తమ దేశ రక్షణకు, ఫాసిస్టుహంతకుల పరాజయానికి, అవసరమైన ఆయుధ సంపదను తయారు చేయడంలో ఇష్టపూర్వకంగా, పాల్గొంటున్నారు. అయితే, మన దేశంలో మాత్రము సామ్రాజ్యవాదులు మిలటరీదళాలఒత్తిడివల్ల, ఆర్డినెన్సులవల్ల కార్మికులను లొంగదీయ దలచుకొన్నారు. ఈ విధానం ఫాసిస్టు పద్ధతులను అనుకరించడమేతప్ప మరొకటికాదు.

మాక్స్వెల్ మౌఢ్యం

దేశంలో నేడు జరిగే దారుణ నిర్బంధ విధానాన్ని సమర్ధిస్తూ ఇండియా ప్రభుత్వపు హోం మెంబరు యిలాచెప్పాడు: "ఇండియాయొక్క, సంయుక్తరాజ్యాల యొక్క, శ్రేయస్సుకొరకు ఏ యేపనులు చేయవలసి యుందో వాటిని మేము చేసితీరుతాం. ఇందులోమమ్మల్ని అడ్డగించడం ఎవ్వరితరమూకాదు. ఈ యుద్ధంలో ఇండియా ఇష్టపూర్వకంగా పాల్గొనడం లేదంటూకొందరు హ్రస్వదృష్టితో వాదిస్తున్నారు." ఇండియాయొక్క, సంయుక్తరాజ్యాలయొక్క, శ్రేయోభిలాషులు ఇండియాకు, సంయుక్తరాజ్యాలకు, హానికలిగించే నిర్బంధ విధానాన్ని యీ విధంగా దేశంలో ప్రవేశపెట్టి పైగా యుద్ధంలో ఇండియాయిష్టపూర్వకంగానే పాల్గొంటున్నదని చెప్పే మొనగాళ్ళ మూర్ఖత్వానికి సంయుక్తరాజ్యాల ప్రజలు ఆశ్చర్యపడకపోరు.

దేశంలో దోపిళ్ళు

పైవిధంగా జరిగే అరాజక చర్యలను ప్రభుత్వం సాకుగా తీసుకొని, రోజురోజుకూ నిర్బంధవిధానాన్ని ఎక్కువ చేస్తూంటే, మరొకవైపు యీ అరాజకచర్యలు దోపిళ్ళకు దారితీస్తున్నాయి. ముమ్మిడివరం (తూ. గోదావరి) పాలకొల్లు, పెంటపాడు, బాపట్ల, పెదనందిపాడు మొదలైన ప్రదేశాలలో ప్రజల ఆస్థులను లూటీ చేయడం జరిగింది. ఈ లూటీలకు, స్వాతంత్ర్య పోరాటానికీ ఏట్టిసంబంధం వుందో పాఠకులే ఊహించుకోగలరు. లూటీలద్వారా ప్రజలలో అసహ్య భావమే కాకుండా పోలీసుల అధికారం కూడా హెచ్చుతోంది.

పత్రికాధిపతుల నిరసన

ప్రజలు అనేక విధాలుగా తమ సామ్రాజ్యవ్యతిరేక క్రోధాన్ని ప్రదర్శించుతూంటే, దేశంలో అసంఖ్యాకమైన జాతీయ పత్రికాధిపతులు కూడా తమ నిరసనను తీవ్రరూపంలో ప్రకటించుకున్నారు. ప్రభుత్వం యిటీవల పత్రికల స్వేచ్ఛను అరికట్టే నిర్బంధాలెన్నిటినో జారీచేసింది. వాటి యెడల తమ అసమ్మతిని ప్రకటిస్తూ, అన్ని రాష్ట్రాలలోను యించుమించు జాతీయ పత్రిక లెన్నో తమ కార్యాలయాలను మూసివేశాయి. అయితే, ఈ తీవ్రచర్యవల్ల ఫలితాలు ఏవిధంగాఉంటాయో ఆలోచిద్దాం. యదార్ధవార్తలు తెలియక ప్రజలుగాలికబుర్లకు ఎక్కువ విలువ యిస్తారు. దీనివల్ల దేశంలో యిదివరకే వ్యాపించుతున్న అరాజకం ఇంకా యెక్కువ అవుతుంది. ఫలితం, మళ్లీ స్థానికనిరంకుశాధికారులు తమ అధికారాన్నిపూర్తిగా వినియోగించడం, నిర్బంధ విధానాన్ని ఇంకా యెక్కువచేయడం, జరుగుతుంది. దగ్గరే పొంచియున్నఫాసిష్టు హంతకులకు యీ పరిస్థితులన్నీ ఎంతైనా బలం యిస్తాయి.

నిర్మాణ యుక్తమైన నిరసనలు

అయితే, అరాజక చర్యలతో బాటు దేశంలో నిర్మాణయుక్తమైన నిరసనలుకూడా ప్రదర్శింపబడుతున్నాయి. క్యాలికట్‌లో 30,000 మంది ప్రజలు ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించి జాతీయ నాయకుల విడుదలను కోరారు.

తిరుచినాపల్లిలో 1500 మంది విద్యార్థులు శాంతియుతంగా సమ్మె చేసి, ఊరేగింపులో పాల్గొన్నారు. కలకత్తా, బర్ద్వాన్‌లలో బ్రహ్మాండమైన ప్రదర్శనాలు జరిగాయి. గుంటకల్ బ్రాంచికి చెందిన ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మికులు జాతీయ నాయకులను విడుదల చెయ్యాలని కోరారు. సౌత్ ఇండియన్ రైల్వే కార్మిక సమావేశం కూడా ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ, నాయకుల్ని విడుదల చేయాలని కోరింది. 40 బొంబాయి వాణిజ్య సంస్థలు, ఆంధ్రచేంబరు ఆఫ్ కామర్సు, కలకత్తా కార్పొరేషను, బెంగాల్ కొయెలిషన్ పార్టీ మొదలైన సంస్థ లెన్నో ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించాయి.

ముస్లిం లీగ్

బొంబాయిలో సమావేశమైన ముస్లిం-లీగ్ దేశంలో ప్రస్తుతం యేర్పడిన ప్రమాదాన్ని ఏమాత్రమూ గమ [మిగతా 10 వ పేజీలో

10 పేజీలు : 0-1-6

PRAJA SAKTI

Regd. No. M. 4486.

ప్రజాశక్తి

చందావివరాలు	
సం॥ చందా	4-0-0
అర్ధసం॥ ,,	2-0-0
విడిప్రతి	0-1-6

అడ్వర్ టైజుమెంటు రేట్లు	
పూర్తిపేజి	35-0-0
అరపేజి	18-0-0
పావుపేజి	10-0-0
కాలం అంగుళం	0-12-0

సంపాదకవర్గం:

మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు) : : కంభంపాటి సత్యనారాయణ

పుచ్చలపల్లి సుందరయ్య : తుమ్మల వెంకటా్రిమయ్య : చలసాని వాసుదేవరావు

అంతర్జాతీయ పార్టీశాఖ

భారత కమ్యూనిస్టు పార్టీ

ఆంధ్ర కమిటీ పత్రిక

సంపుటి 1 | బుధవారం 26-8-42 బెజవాడ | సంచిక 11

మన రాజకీయాలు

చెలరేగే ప్రజల ఆవేశం

దేశంలో బ్రిటిష్‌నిరంకుశాధికార వర్గం ప్రవేశ పెట్టిన నిర్బంధవిధానంపట్ల ప్రజలు ఆవేశ పరవశులై, సామ్రాజ్యవాదం యెడల తమకు గల క్రోధాగ్నిని అన్ని వైపుల వ్యాపింప జేస్తున్నారు. మధ్యపరగణాలలో రాంటేక్, చీమూర్ వగైరా ప్రాంతాల ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలను తగలపెట్టి, కొందరు పోలీసు ఉద్యోగస్థుల్ని చంపివేశారట. దేవకోటలో కోర్టులు తగులపెట్టబడ్డాయి. పుదుక్కోటలో మెయిల్‌బస్సును దోచుకున్నారు. పెరియా కులంలో పోస్టాఫీసుపై పడి, రికార్డులు నాశనంచేశారు. భీమవరం, అత్తిలి, రేలంగి రైల్వేస్టేషన్లు ధ్వంసం చేయబడినాయి. ఇలాగే ఇంకా అనేక ప్రాంతాల నుంచి వార్తలు వస్తున్నాయి.

ప్రభుత్వ నిర్బంధ విధానం

కాని, తాత్కాలికావేశంతో ప్రజలు యిట్టి అరాజకచర్యలలో పాల్గొనడంవల్ల నష్టమేగాని లాభం కనబడుటలేదు. ఈ చర్యలను సాకుగా తీసుకొని, నిరంకుశాధికారవర్గం ఇంకా క్రూర నిర్బంధవిధానానికి దిగి, కొత్తకొత్త ఆర్డినెన్సులతో ప్రజలను అణచివేయడానికి పూనుకొంటూంది. అట్టి చర్యలు జరిగిన ప్రతిచోట ప్రజలపై పోలీసులు తుపాకులు కాల్చడంవల్ల ఎంతోమంది హతులౌతున్నారు. ఇంకా అనేక మందికి గాయాలు తగిలి బాధపడుతున్నారు. ప్రజలలో క్రమక్రమముగా భయోత్పాతం వ్యాపించుతోంది.

ఆర్డినెన్సుల పరిపాలన

మధ్యపరగణాలలో కొన్ని ప్రాంతాలలో జరిగిన దౌర్జన్య చర్యలకు ప్రతీకారంగా, ప్రభుత్వం కొత్తగా జారీచేయబడిన ఆర్డినెన్సును విరివిగా అమలుపరచుతోంది. రాంటేక్ ప్రాంత ప్రజలపై రు 30,000 లు జుల్మానా విధించింది. చీమూర్ ప్రాంత ప్రజలపై 50 వేలు, అష్టీ ప్రాంతవాసులపై రు 50 వేలు జుల్మానాలు విధించబడ్డాయి. మన మద్రాసు రాజధానిలో కూడా యీ ఆర్డినెన్సు అమలు పర్చడం కొరకు జిల్లాకలెక్టర్లు రిపోర్టులు పంపవలసిందిగా ఉత్తరువులు జారీచేయబడ్డాయి.

రైల్వేఆవరణలలో తిరిగితే

సంయుక్త పరగణాల ప్రభుత్వం ఒక కొత్త ఉత్తరువును జారీచేసింది. దాని ప్రకారం ప్రభుత్వోద్యోగులు, రైల్వే అధికారులు, నిజంగా ప్రయాణంచేసే ప్రయాణీకులు తప్ప యితరు లెవరూ రైల్వేఆవరణలలో తిరగరాదు. అలా తిరిగితే, 3 సం॥ల వరకూ కఠిన శిక్ష విధించవచ్చును. ఒకవ్యక్తి నిజంగా ప్రయాణం చేస్తున్నాడో, లేక రైల్వేపట్టాలు తొలగించడం కొరకు వెళ్తున్నాడో నిర్ణయించేది పోలీసులు. వారు ఈఆర్డరును అమలుపర్చడంలో తమ అధికారాన్ని దుర్వినియోగించడం జరుగుతుంది. ఇట్టి దేశరక్షణకార్యాలు ప్రజల సహకారం లేనిదే జయప్రదం కావు. ఇందుకు ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వం ఉండాలి. అంతే గాని, పోలీసులకు విడిచి పెడితే ప్రజల ఉద్రేకం యింకా ఎక్కువవుతుంది.

అట్టి నేరస్థులను పట్టియిచ్చినవారికి 1000 రూపాయలు బహుమానం యిస్తామంటూ సంయుక్త పరగణాల ప్రభుత్వం ప్రకటన చేసింది. ప్రజలు ఆవేశపూరితులై వున్నంత కాలం, ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని చూరగొనకుండా ఉన్నంతకాలం, యీ బహుమానాలవల్ల ప్రయోజనం వుండదు.

కేంద్రప్రభుత్వం కొత్త ఆర్డినెన్సులు

ఢిల్లీ కేంద్రప్రభుత్వం మళ్ళీ రెండు ఆర్డినెన్సులు జారీచేసింది. మొదటి ఆర్డినెన్సు ప్రకారం అరాజక పరిస్థితులు తీవ్రరూపం దాల్చినప్పుడు అట్టి నేరాలను విచారించడానికి స్పెషల్ కోర్టులు ఏర్పాటు చేయబడతాయి. రెండవ ఆర్డినెన్సుప్రకారం, బ్రిటిష్ ఇండియా రక్షణకుగాని, ప్రజాశాంతికిగాని, యుద్ధనిర్వహణకుగాని, లా-ఆర్డర్లకుగాని ప్రధాన సరఫరాలేక సౌకర్యసంస్థలకుగాని, భంగంవాటిల్లే పనులు చేస్తే, ఆ ప్రదేశాల ప్రజలందరిపై జుల్మానాలు విధించబడతాయి. ముఖ్యంగా యీ రెండవ ఆర్డినెన్సును అమలుపరచడంలో అధికార దుర్వినియోగానికి చాలా అవకాశం వుంటుంది.

కర్మాగారాలలో మిలటరీ

డిఫెన్సు ఆఫ్ ఇండియా రూల్సుకు ఇండియా ప్రభుత్వం ఒక సవరణచేసింది. దాని ప్రకారం ప్రభుత్వంచే పరిగణింపబడు ప్రధాన పరిశ్రమలలో కార్మికులు సమ్మెలు మొదలైన చర్యల ద్వారా యుద్ధప్రయత్నాలకు నష్టం కలిగించకుండా మిలటరీదళాలు నియమించబడవచ్చును. ఇందుకు వారికి ప్రత్యేకమైన తరిఫీదు కూడా యిస్తారట.

మరొక ఆర్డినెన్సు ప్రకారం, రైల్వేకార్మికులచే చట్టరీత్యా పని చేయించవలసిన గంటల పరిమితిని అతిక్రమించి, ఎన్నిగంటలైనా చేయించవచ్చును.

రష్యాలో కార్మికులు రోజు 18 గం 18,20ల చొప్పున కూడా తమ దేశరక్షణ నిమిత్తం పని చేస్తున్నారు. ఇంగ్లండు, అమెరికాలలో ప్రభుత్వాలు కొన్ని సదుపాయాలు కల్పించడమే కాకుండా, కార్మికులే ఉత్సాహంతో ఎక్కువ గంటలు పనిజేస్తున్నారు. వీరు తమ దేశ రక్షణకు, ఫాసిస్టుహంతకుల పరాజయానికి, అవసరమైన ఆయుధ సంపదను తయారు చేయడంలో ఇష్టపూర్వకంగా, పాల్గొంటున్నారు. అయితే, మన దేశంలో మాత్రము సామ్రాజ్యవాదులు మిలటరీదళాలఒత్తిడివల్ల, ఆర్డినెన్సులవల్ల కార్మికులను లొంగదీయ దలచుకొన్నారు. ఈ విధానం ఫాసిస్టు పద్ధతులను అనుకరించడమేతప్ప మరొకటికాదు.

మాక్స్వెల్ మౌఢ్యం

దేశంలో నేడు జరిగే దారుణ నిర్బంధ విధానాన్ని సమర్థిస్తూ ఇండియా ప్రభుత్వపు హోం మెంబరు యిలాచెప్పాడు: "ఇండియాయొక్క, సంయుక్తరాజ్యాల యొక్క, శ్రేయస్సుకొరకు ఏ యేపనులు చేయవలసి యుందో వాటిని మేము చేసితీరుతాం. ఇందులోమమ్మల్ని అడ్డగించడం ఎవ్వరితరమూకాదు. ఈ యుద్ధంలో ఇండియా ఇష్టపూర్వకంగా పాల్గొనడం లేదంటూకొందరు హ్రస్వదృష్టితో వాదిస్తున్నారు." ఇండియాయొక్క, సంయుక్తరాజ్యాలయొక్క, శ్రేయోభిలాషులు ఇండియాకు, సంయుక్తరాజ్యాలకు, హానికలిగించే నిర్బంధ విధానాన్ని యీ విధంగా దేశంలో ప్రవేశపెట్టి పైగా యుద్ధంలో ఇండియాయిష్టపూర్వకంగానే పాల్గొంటున్నదని చెప్పే మొనగాళ్ళ మూర్ఖత్వానికి సంయుక్తరాజ్యాల ప్రజలు ఆశ్చర్యపడకపోరు.

దేశంలో దోపిళ్ళు

పైవిధంగా జరిగే అరాజక చర్యలను ప్రభుత్వం సాకుగా తీసుకొని, రోజు రోజుకూ నిర్బంధవిధానాన్ని ఎక్కువ చేస్తూంటే, మరొకవైపు యీ అరాజకచర్యలు దోపిళ్ళకు దారి తీస్తున్నాయి. ముమ్మిడివరం (తూ. గోదావరి) పాలకొల్లు, పెంటపాడు, బాపట్ల, పెదనందిపాడు మొదలైన ప్రదేశాలలో ప్రజల ఆస్థులను లూటీ చేయడం జరిగింది. ఈ లూటీలకు, స్వాతంత్ర్య పోరాటానికీ ఏట్టిసంబంధం వుందో పాఠకులే ఊహించుకోగలరు. లూటీలద్వారా ప్రజలలో అసహ్య భావమే కాకుండా పోలీసుల అధికారం కూడా హెచ్చుతోంది.

పత్రికాధిపతుల నిరసన

ప్రజలు అనేక విధాలుగా తమ సామ్రాజ్య వ్యతిరేక క్రోధాన్ని ప్రదర్శించుతూంటే, దేశంలో అసంఖ్యాకమైన జాతీయ పత్రికాధిపతులు కూడా తమ నిరసనను తీవ్రరూపంలో ప్రకటించుచున్నారు. ప్రభుత్వం యిటీవల పత్రికల స్వేచ్ఛను అరికట్టే నిర్బంధాలెన్నిటినో జారీ చేసింది. వాటి యెడల తమ అసమ్మతిని ప్రకటిస్తూ, అన్ని రాష్ట్రాలలోను యించుమించు జాతీయ పత్రికలెన్నో తమ కార్యాలయాలను మూసివేశాయి. అయితే, ఈ తీవ్రచర్య వల్ల ఫలితాలు ఏవిధంగాఉంటాయో ఆలోచిద్దాం యదార్థవార్తలు తెలియక ప్రజలుగాలికబుర్లకు ఎక్కువ విలువ యిస్తారు. దీనివల్ల దేశంలో యిదివరకే వ్యాపించుతున్న అరాజకం ఇంకా యెక్కువ అవుతుంది. ఫలితం, మళ్లీ స్థానికనిరంకుశాధికారులు తమ అధికారాన్నిపూర్తిగా వినియోగించడం, నిర్బంధ విధానాన్ని ఇంకా యెక్కువచేయడం, జరుగుతుంది. దగ్గరే పొంచియున్నఫాసిస్టు హంతకులకు యీ పరిస్థితులన్నీ ఎంతైనా బలం యిస్తాయి.

నిర్మాణ యుక్తమైన నిరసనలు

అయితే, అరాజక చర్యలతో బాటు దేశంలో నిర్మాణయుక్తమైన నిరసనలుకూడా ప్రదర్శింపబడుతున్నాయి. క్యాలికట్‌లో 30,000 మంది ప్రజలు ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించి జాతీయ నాయకుల విడుదలను కోరారు.

తిరుచినా పల్లిలో 1500 మంది విద్యార్థులు శాంతియుతంగా సమ్మె చేసి, ఊరేగింపులో పాల్గొన్నారు. కలకత్తా, బర్ద్వాన్‌లలో బ్రహ్మాండమైన ప్రదర్శనాలు జరిగాయి. గుంటకల్ బ్రాంచికి చెందిన ఎం. ఎస్. ఎం. రైల్వే కార్మికులు జాతీయ నాయకులను విడుదల చెయ్యాలని కోరారు. సౌత్ ఇండియన్ రైల్వే కార్మిక సమావేశం కూడా ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ, నాయకుల్ని విడుదల చేయాలని కోరింది. 40 బొంబాయి వాణిజ్య సంస్థలు, ఆంధ్ర ఛేంబరు ఆఫ్ కామర్సు, కలకత్తా కార్పొరేషను, బెంగాల్ కొయెలిషన్ పార్టీ మొదలైన సంస్థలెన్నో ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించాయి.

ముస్లిం లీగ్

బొంబాయిలో సమావేశమైన ముస్లిం-లీగ్ దేశంలో ప్రస్తుతం యేర్పడిన ప్రమాదాన్ని ఏమాత్రమూ గమ [మిగతా 10 వ పేజీలో

ప్రజాశక్తి

26-8-42 బుధవారం

సందేహాలు - సమాధానాలు

నిరంకుశాధికారులు జాతీయ నాయకులను పొగరుబోతుతనంగా అరెస్టుచేశాక ఒక పక్షం దినాలు గడచిపోయాయి. రెచ్చగొట్టబడిన ప్రజల చర్యల ఉధృతం కొంతవరకు తగ్గింది. "భారత దేశ పరిస్థితులు స్వాధీనంలోనే ఉన్నా"యని అమెరీ చంక లెగుర వేస్తున్నాడు.

"ఆకస్మికంగా ప్రభుత్వం దెబ్బ కొట్టింది. అసలు పోరాటం యిక ప్రారంభ మవుతుంది. ప్రభుత్వ మెలా కొనసాగుతుందో చూద్దాం" అని దేశ భక్తులు మీసాలు త్రిప్పుతున్నారు. ఉత్పత్తిని, రాకపోక సౌకర్యాలను కుంటుపరచి ప్రభుత్వాన్ని స్థంభింప చేయాలని వారి ప్రయత్నాలు. బ్రిటిషు సామ్రాజ్యవాదులపై వుండే ద్వేషం, వారిని జపాన్ దుండగీడులు మన దేశ గుమ్మం వరకు వచ్చి వేచివున్నారనే వాస్తవాన్ని గుర్తించనివ్వడం లేదు. ప్రభుత్వ నిరంకుశ చర్యలు వారిలో ద్వేషాన్ని ద్విగుణీకృతం చేశాయి. అందుచే వారు దెబ్బకు దెబ్బతో బదులు తీర్చుకోవాలని "ప్రభుత్వాన్ని నాశనం చేయడానికి ఏమిచేసినా మంచిదే"అనే దృష్టితో కండ్లు మూసుకొని ముందుకు పోతున్నారు.

(1) అట్టి కాంగ్రెసువాదులు కమ్యూనిస్టులను నేడు యిలా ప్రశ్నించుతున్నారు; ఆర్గనైజేషను లేక ఉద్యమం పెడమార్గాలు పడుతున్న మాట నిజమే! ఇలాగే వుంటే జయం పొందనిమాట నిజమే! ఆర్గనైజేషనులో అనుభవమున్న కమ్యూనిస్టులు యెందుకు దీనిలో పాల్గొని ఆర్గనైజేషను చేయరాదు? బ్రిటిషు సామ్రాజ్యవాద ప్రభుత్వాన్ని నాశనం చేశాక, స్వతంత్ర భారతదేశం జపాన్ దుండగీడులను జయప్రదంగా యెదిరించ గల్గుతుంది గదా? ప్రజలను సాయుధులను చేయ నిరాకరించే బ్రిటిషు సామ్రాజ్యవాదులకంటే స్వతంత్ర భారత దేశమే సరిగా జపాన్ శత్రువును యెదిరించ గల్గుతుందిగదా?"

కాంగ్రెసు సోదరులు ఒక సంగతి గుర్తించాలి. గారడీలో వలె స్వతంత్ర్యం ఒక్క దెబ్బతో వస్తుందనుకోడం భ్రమ. జపాన్ శత్రువు మన దేశ గుమ్మం వద్ద వున్నపుడు, అరాచకాన్ని ఆర్గనైజు చేసి విప్లవంగా మార్చడం సంభవం కాదు. ఏమంటే అరాచకాన్ని ఆర్గనైజు చేయడమనగా ఫాసిస్టులకు సాయపడే విద్రోహాన్ని అర్గనైజు చేయడ మన్నమాట. దానివల్ల సాధించబడేది భారత స్వాతంత్ర్యం కాదు: జపాన్ దుండగీడుల క్రింద దుర్భర బానిసత్వం మాత్రం సిద్ధించుతుంది. అందుచేతనే కమ్యూనిష్టులం యీ వుద్యమాన్ని వ్యతిరేకించుతున్నాము; దీన్ని ఆర్గనైజు చేయ నిరాకరించుతున్నాము అదే సమయాన సోదర దేశ భక్తులను పోలీసు నిరంకుశుల హస్తాలను బలపరచునట్టియు, మన మాతృ దేశానికి ఆత్మ హత్యాకరమైనట్టియు యీ వుద్యమాన్ని ఆర్గనైజు చేసి, ఫాసిస్టు దురంతకుల హస్తాలకు మన సువర్ణ భూమిని అప్పగించవద్దని విన్నవించుతున్నాము.

(2) "వ్యక్తి సత్యాగ్రహ దినాలలో మీరు సమిష్టి. శాసనోల్లంఘనం కావాలన్నారు? నేడు గాంధీజీయే అది ప్రారంభించితే యిపుడు మీరు పాల్గొనుటలేదు. అనగా మీరు జాతీయోద్యమానికి ద్రోహం చేస్తున్నారని"కూడా అనేకమంది కాంగ్రెసువాదులు నేడు ప్రశ్నించుతున్నారు.

వ్యక్తి సత్యాగ్రహ రోజులలో భారత ప్రజల యెదుట ఒకే ఒక శత్రువున్నాడు. అదే బ్రిటిషు సామ్రాజ్యవాదం. నాడు కమ్యూనిష్టులం సమష్టి ప్రజా ఉద్యమం ద్వారా బ్రిటిషు సామ్రాజ్యవాదాన్ని కూలదొయ్యాలన్నాము. అపుడు గాంధీ వాదులు వ్యక్తి సత్యాగ్రహాన్ని జరిపి, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాజీ బేరాలు సాగించాలని ఆశించారు. అందుచే భారత స్వాతంత్ర్యానికి మార్గ మదికాదని అపుడు మేము అన్నాము.

నేడు జపాన్ దుండగీడులు మన దేశ సరిహద్దులకు వచ్చారు. అపుడే కొన్ని ఆంధ్ర, బెంగాల్, అస్సాం ప్రదేశాలపై విమానదాడులు జరిగి, భారత ప్రజల ప్రాణాలు బలిగొనబడ్డాయి. అందుచే నేడు స్వాతంత్ర్యంకోరే ప్రతి వ్యక్తికీ జపాన్ ఫాసిష్టులనుండి మాతృ దేశాన్ని రక్షించుకోడం కర్తవ్య మయింది. ఇదివరకు స్వాతంత్ర్యంకొరకు బ్రిటిషు సామ్రాజ్యవాదులతో ఎందుకు పోరాడేమో, అందుకే జపాన్ దురాక్రమణదారుల నుండి దేశాన్ని రక్షించుకోడానికి పోరాడాలి. నేడు బ్రిటిషు సామ్రాజ్యవాదులు ప్రజా యుద్ధంలో మన కర్తవ్యాన్ని నెరవేర్చుటకు యెన్నో ఆటంకాలు కల్పించుచున్నమాట నిజమే. అట్టి ఆటంకాలను తొలగించడానికి కృషి చేయవలసిన మాటనిజమే. కాని ఆ కృషి ఫాషిష్టులకు సహాయపడేదిగా వుండరాదు. ఏమంటే ప్రపంచాన్నంతటినీ బానిసత్వంలో అణగద్రొక్కుటకు హుంకించుతున్న ఫాసిస్టులు ప్రపంచ ప్రజ లందరికి నేడు ప్రధాన శత్రువులు. భారత ప్రజలు తమ దేశంపై దండెత్తనున్న జపానును యెదిరించే సన్నాహాలలో పాల్గొనుట ద్వారానే బ్రిటిషు సామ్రాజ్యవాదులకు యుద్ధ నిర్వహణలో వున్న పెత్తనాన్ని తొలగించగల్గుతారు, జపాన్ దురాక్రమణదారులను యెదిరించి జయించగల్గుతాం: భారత స్వాతంత్ర్యాన్ని సాధించగల్గుతాము.

నేడు సాగించబడుతున్న కాంగ్రెసు వుద్యమం ప్రభుత్వ యుద్ధ కృషిని కుంటుపడ జేస్తూంది. తద్వారా జపాన్ దురాక్రమణదారుల పని సులభం జేస్తూంది. అందుచే దీనివల్ల భారత స్వాతంత్ర్యం సాధించబడదు; జపాన్‌క్రింద బానిసత్వం లభ్యమవుతుంది. అందుచేతనే కమ్యూనిష్టులం యీ వుద్యమంలో పాల్గొనుటలేదు; అది దారి తీయుచున్న అరాచక మార్గాలను ఖండించుతున్నాము.

అంతేగాక యీ అరాచకాన్ని సాకుగా తీసుకొని బ్రిటిషు నిరంకుశాధికార వర్గం దేశంలో నిర్బంధ విధానాన్ని యింకా యెక్కువ చేస్తోంది. తద్వారా జాతీయ శక్తులు బలహీనపడి, బ్రిటిషు నిరంకుశత్వం బలపడుతోంది.

(3) "యుద్ధానికి పూర్వము, మొదటి దశలోను మీరు పోరాటం ద్వారానే ఐక్యత సాధ్య మవుతుందన్నారు అపుడు ఐక్యత లేదుగాన పోరాటం సాగించనన్న గాంధీజీని ఆక్షేపించారు. నేడు మీరు ఐక్యత లేనిదే పోరాటం సాధ్యం కాదంటున్నారు. పోరాటం ప్రారంభించే సామ్రాజ్యవాదులను సాగనంపితే ఐక్యత దానంతటదే వస్తుందని చెప్పిన గాంధీజీని మీరు ఇపుడు ఆక్షేపించడం, యిదివరకు మీరు సాగించిన వాదానికి ప్రత్యక్ష విరుద్ధంగాదా?" అని గూడా కొందరు ప్రశ్నించుచున్నారు.

ఆ రోజులలో భారత ప్రజలకు ప్రధానమైనది బ్రిటీషు సామ్రాజ్య వాదులతో పోరాటం. అందుచే కమ్యూనిష్టులం భారత స్వాతంత్ర్యం కావాలనే వారందరంకలసి బ్రిటీషు సామ్రాజ్య వాదులతో పోరాడాలని చెప్పాము. ఆపోరాటం ద్వారానే జాతీయైక్యతను సాధించ గలమని వాదించాము. కమ్యూనిస్టులు ముస్లిలీగ్‌తో సంప్రదింపులు జేస్తూ జాతీయైక్యతకొరకు కృషిజేయా లన్నప్పటికీ, జాతీయైక్యత యేర్పడేంత వరకు పోరాటము ఆపమనలేదు. ఎమంటే అప్పట్లో బ్రిటిష్ సామ్రాజ్య వ్యతిరేక పోరాటం ద్వారానే జాతీయైక్యతను నిర్మించగల్గే వారము. అందుచే పోరాటంద్వారానే జాతీయైక్య యేర్పడు తుందని వాదించాము.

ఇపుడు ఫేసిస్టులతో పోరాటం ద్వారానే మనస్వాతంత్ర్యాన్ని, సంపాదించ గల్గుతాము. ఇందుకు జాతీయ శక్తులలో యిదివరకెన్నడూ లేనంత ఐక్యతను సాధించడం చాల ముఖ్యమైన కర్తవ్యం. ఈ ఐక్యత యీ రోజున కాంగ్రెసు - లీగ్ అగ్రిమెంటు ద్వారావస్తుంది. కాంగ్రెసు - లీగ్ అగ్రిమెంటు యేర్పడేంత వరకూ చేతులు ముడుచుకొని కూర్చోకూడదు.

జపాను వ్యతిరేక పోరాటంద్వారా అన్నివర్గాలను ఐక్యపర్చుటకు వీలుంటుంది. అలా కృషిజేస్తూ కాంగ్రెసు - లీగ్ అగ్రిమెంటును గాని రాగల్గుతాము. ఇలా పని జేయకుండా బ్రిటిష్ వ్యతిరేక పోరాటాన్ని నేరుగా సాగించటమంటే జాతీ సంఘటనలో సంపూర్ణ ఐక్యత ఏర్పరచడానికి నిరాకరించడమే అవుతుంది. తద్వారా జాతీయ విచ్ఛిన్నం గల్గుతుంది.

అందుచే కమ్యూనిష్టులం అపుడు చెప్పినదానికి, ఇపుడు చెప్పేదానికి పరస్పర వైరుధ్యమేమీ లేదు. జరిగినదల్లా పరిస్థితులలో మార్పు. అపుడు మనకు ప్రధాన శత్రువు బ్రిటిషు సామ్రాజ్యవాదం; ఇపుడు ప్రధాన శత్రువు ఫాసిజం. ఈ సంగతి గుర్తించితే జాతీయైక్యత ద్వారా మన ప్రధాన శత్రువును చావుదెబ్బ గొట్టడానికి మన శక్తిని కేంద్రీకరించాలనే సంగతి తెలిసికోడం సులభమే అవుతుంది.

(4) "జిన్నా కొండయెక్కి కూర్చుని. అసంభవమైన కోర్కెలు కోరుతూంటే ఐక్యత యెలా సాధ్యమవుతుంది? బొంబాయి అఖిల భారత కాంగ్రెస్ సంఘ తీర్మానం ఐక్యతకు సుముఖంగా వుందనే సంగతి మీరూ అంగీకరించుతారు గదా? జిన్నా ముందుగా తన పాకీస్తాన్ అంగీకరించితేగాని రాయబారాలకే అవకాశం లేదంటూ అసంభవమైన కోర్కెలు కోరుతూంటే కాంగ్రెస్-లీగ్ ఐక్యత సాధ్యం కాదుగదా? ప్రయత్నించి ఏమిలాభం?" అని చాలమంది కాంగ్రెస్‌వాదులు సందేహించు తున్నారు.

వివిధ జాతుల ప్రజలకు స్వయం నిర్ణయ హక్కు యివ్వబడుతుందని కాంగ్రెస్ నాయకత్వం అంగీకరించి, ముస్లింలీగ్ నాయకత్వంతో రాయబారాలు సాగించితే కాంగ్రెస్-లీగ్ ఐక్యత సాధ్యమయి తీరుతుంది. గత చరిత్రను త్రవ్వుకొని ప్రస్తుత కర్తవ్యాన్ని నెరవేర్చడానికి సందేహించడం ధీరుల లక్షణంకాదు. జిన్నా కోర్కెలు అసాధ్యమైనవా, కావా, అనేదికాదు నేడు మనల నెదుర్కొనుచున్న సమస్య. ముస్లిం ప్రజలలో హెచ్చుమంది ముస్లిం లీగ్‌ను అనుసరించుతున్నారు. వారిలో యెందువల్లనైతేనేమి కొన్ని సందేహాలు వ్యాపించి వున్నాయి; వారికి స్వతంత్ర భారత దేశంలో వివిధజాతుల స్వయం నిర్ణయ హక్కు గుర్తించబడుతుందని నేడే కాంగ్రెసు వాగ్దానం జేసి వారి సందేహాలను తీర్చాలి. అపుడు ముస్లిం ప్రజా సామాన్యం భారత స్వాతంత్ర్యం కోరేవారే గాబట్టి స్వయం నిర్ణయ హక్కును గుర్తించడం ద్వారా జాతీయైక్యతకు గట్టి పునాది వేయడం సులభమే. అపుడు జిన్నాను కూడా ప్రజా ఒత్తిడి ద్వారా సుముఖుణ్ణి చేయవచ్చు; లేదా అతడు ప్రజలనుండి దూరమవుతాడు.

(5) "గాంధీజీ ప్రారంభించిన ప్రజా ఉద్యమం ప్రజలలో చీలికలు తెస్తుందనడం అన్యాయం కాదా?" అని కొందరు కాంగ్రెసువాదులు ప్రశ్నించు తున్నారు.

నాయకులలో హెచ్చుమంది జైళ్ళకు పోయారు, చెప్పుకోదగ్గ ఆర్గనైజేషను లేదు. ఛోటా కాంగ్రెసు నాయకులు పంచుతున్న పత్రాలలో యుద్ధ కృషికి అడ్డుపడే అన్ని చర్యలు జరుపమని చెప్పబడింది. అనగా రౌడీలు, రెచ్చకొట్టేవాళ్లు వగైరాకు ప్రజలు అప్పగింప బడ్డారన్నమాట. దీనికి ఫలితంగానూ, (మిగతా 8 వ పేజీ)

ఆక్రమిత నార్వేలో

నార్వేప్రజలు జాతీయ స్వాతంత్ర్యం కోసం దీర్ఘకాలం సాగించిన పోరాటం యొక్క చరిత్రయే నార్వేదేశచరిత్ర.

నార్వే చరిత్రలో 1814, మే 17 చాలా ప్రాముఖ్యత వహించింది. ఆ రోజునే నార్వేదేశస్థులు తమని బానిసత్వంలో కట్టివుంచిన డెన్మార్కు అధికారాన్ని కూలద్రోసి, జాతీయ ప్రజా ప్రతినిధి పరిషత్తువే తయారు చేయబడిన ఐడ్స్‌వాల్డ్ రాజ్యాంగ విధానాన్ని అమలులోకి తెచ్చుకున్నారు.

1940 ఏప్రియల్‌లో నార్వేదేశం జర్మనీ దురాక్రమణకు గురి అయింది. ఆనాటిదాకా మే 17 నార్వేచే జాతీయ పర్వదినంగా ఎంచబడుతూ ఉండేది.

మదించిన జర్మను దుండగీడులకు వీరులైన నార్వే ప్రజలు దాసోహం అని లొంగిపోలేదు. దేశమా చిన్నది. హిట్లరు యుద్ధయంత్రంతో పోల్చి చూస్తే నార్వే ప్రజలు నిరాయుధులనే చెప్పాలి. ఉత్త చేతులతోనే జర్మనీని దీకొన్నారనే అనాలి. రెండు నెలలపాటు హోరా హోరిగా వీరోచితమైన ప్రతిఘటన సాగించారు. 1940 జూనులో నార్వే చిత్తు అయింది అని అధికారరీత్యా ప్రకటించబడింది.

నిజం చెప్పాలిసివస్తే నార్వే చిత్తు కాలేదు. నార్వే సైన్యం ఓటమికి అర్థం నార్వేప్రజల లొంగుబాటుకాదు. తమకు గిట్టని ఈ విషయాన్ని జర్మన్లు తరువాత తెలుసుకొన్నారు. రెండేళ్ళపాటు హిట్లరుచే నియమింపబడ్డ గవర్నరు టెర్బోవెన్, అతని అనుచరులు నార్వే ప్రజల్ని క్రూరంగా నిర్బంధించినప్పటికి యూరోపు "నూతన వ్యవస్థ"లో చేరుటకు నార్వే అంగీకరించనే లేదు.

నార్వే ప్రజల పోరాటం

నార్వే ఆర్థిక సంపద కొల్లగొట్టబడింది. జర్మన్లు అమానుషమైన నిర్బంధ చర్యల్ని జరిపించారు. గెస్టపో చీకటి కొట్లల్లో రోజూ దేశభక్తులు హింసింపబడ్డారు. నామమాత్రమైన కోర్టు విచారణకూడ లేకుండ ఎంతో మంది తుపాకి గుండ్లకు ఎరఅయినారు. కాని నార్వే ప్రజలు లొంగడం అనేది సంభవించలేదు. నార్వే ప్రజలు పోరాడుతూనే వచ్చారు. చివరిదేశభక్తుని బొందిలో ప్రాణం ఉండేదాకా ప్రతిఘటన సాగిస్తూనే ఉంటారనడానికి సందేహం ఏముంది?

తన దేశాన్ని శత్రువుల కమ్మిన దేశ ద్రోహి క్విజ్‌లింగ్‌ను ప్రధాన మంత్రిగా చేయడానికి 21 నెలలు పట్టింది. ఎంత తీవ్రంగా నార్వేప్రజలు ప్రతిఘటించారో దీన్నిబట్టే విదితమవుతోంది. దాదాపు రెండేళ్ళు దేశంలోవున్న ఉత్తమప్రజల్ని కార్మిక నాయకుల్ని చిత్రలేఖకుల్ని, శ్రమజీవుల్ని, రచయితల్ని రైతుల్ని, మేధావుల్ని పల్లెవాళ్ళను హతమార్చిన తరువాత క్విజ్లింగ్ పట్టాభిషేక మహోత్సవం చేయనిశ్చయించినారు. కాని అది సాఫీగా జరగలేదు.

1942 ఫిబ్రవరి 1 వ తేదీన కొత్త ప్రధాన మంత్రి గౌరవార్థం జర్మను సైన్యాలు "పెరేడు" చేయడానికి ఆస్లో లోదిగాయి. మండుతూవున్న రైల్వే స్టేషన్లు రెండూ వీరికి స్వాగతమిచ్చాయి. పట్టణం మధ్యలో ఉన్న గొప్పథియేటరు భవనము పరశురామ ప్రీతిఅయింది. హిట్లరు కాళ్లకు మడుగులొత్తే క్విజ్‌లింగ్ నీచుడికి ఘనమైన స్వాగతం కాదూ యిది!

బాణసంచా ప్రదర్శనం

దేశభక్తులు చురుకుగా పనిచేస్తూనే వచ్చారు. ఆస్కిన్, డ్రెమ్మన్ నగరాల్లో ఉన్నరబ్బరు ఫ్యాక్టరీలు, బెర్గెన్ మోటారు కర్మాగారాలు, లాగ్స్‌వోగ్స్ నౌకాపరిశ్రమలు జర్మను దురాక్రమణ దారులకు పనికిరాకుండాధ్వంసంచేయబడ్డవి. గెస్టపో పోలీసులు గాని, క్విజ్‌లింగ్ అనుచరులు గాని ఈ మహత్తరమైన "బాణసంచా" ప్రదర్శనానికి కారకులయిన వారిని కనిపెట్టలేక పోయిరి.

ప్రధాన మంత్రికాకమునుపుక్విజ్‌లింగ్ ప్రధాని, ఉత్తరువుల కోసం బర్లిన్ యాత్రచేసి వచ్చాడు. తన "జాతీయ ఐక్యతా సంస్థ" గెస్టాపో కసాయివాళ్ళ పనిని చేసేటట్లు ఒప్పుకొచ్చాడు. జర్మను యుద్ధ పరిశ్రమలు, నార్వేలో ఉన్న జర్మను సాయుధసైనికుల ఉపయోగార్థం నార్వే కష్టజీవుల్ని - పసిపిల్లలతో సహా - సమాయత్త పరిచేటట్లు అంగీకరించాడు. దేశద్రోహికి మానాభిమానాలు ఏమి ఉంటవి?

జర్మను యజమానుల ఉత్తరువుల ననుసరించి క్విజ్‌లింగ్ మంత్రి వర్గంలో కార్మిక శాఖాసభ్యుడైన స్టాంగ్ 1942 ఫిబ్రవరిలో ఒకశాసనము జారీచేశాడు. దాని ప్రకారం 10, 18 సంవత్సరాల వయస్సుగల మైనర్లందరు నిర్బంధ కార్మిక శిబిరాల్లో పనిచేసి తీరాలి. తరువాత డిక్రీప్రకారం అన్ని పరిశ్రమలనుంచి జర్మనుల యాజమాన్యాన నడుపబడుతున్న యుద్ధ పరిశ్రమలకు నార్వే కార్మికులు బదిలీ చేయబడ్డారు. ఈ ఆర్డరును అతిక్రమించిన వేలకొలది కార్మికుల్ని సాయుధులైన రౌడీలు నానాహింసలు పెట్టారు. వందలాదిగా కార్మికులకు ఉరిశిక్ష విధింపబడింది. చివరిక్షణాన ఆశిక్ష ద్వీపాంతరవాస శిక్షగా మార్చబడి జర్మనీలో యుద్ధపరిశ్రమలలో పనిజేయడానికిగాను పంపించబడ్డారు. వీలైనంత నెమ్మదిగాను, అధ్వాన్నంగాను పనులు చేస్తూఉండాలి, అనే నినాదం దేశభక్తులు లేవదీశారు. జర్మను ప్రతినిధి టెర్బోవెన్ "సరిగ్గా పనైనాచేయండి, లేదాతిండి పెట్టకుండా మాడ్చేస్తాం" అనే ప్రతినినాదాన్ని లేవదీశాడు.

అంతా ఫాసిస్టు ప్రతికూలురే!

"100 కి 97 వంతులు నార్వేజియన్లు మాకు ప్రతికూలంగా ఉన్నారని మాకు తెలుసును. మీ కిష్టమున్నా లేకపోయినా, మేమే మిచ్చేకూలికి పది రెట్లెక్కువ విలువగల పనిని మీచేత చేయించుకొని తీరుతాము"అని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో జరిగిన ఒక స్త్రీల సభలో ప్రసంగిస్తూ అన్నాడు టెర్బోవెన్ ప్రతినిధి, రైబార్లు.

మార్చి 1 తేదీన 10—18 వయస్సు గల బడిపిల్లలంతా క్విజ్లింగ్ యువ జన సంఘాల్లో చేరితీరాలనే ఆర్డరు అమలులో పెట్టబడింది. ముందుకాబోయే పౌరుల్ని తమ చెప్పుచేతుల్లో ఉంచుకొనేటట్టు శిక్షణఇవ్వాలని హిట్లరు అనుచరులు తలచారు కాబోలు! చాలమంది తల్లిదండ్రులు తమపిల్లల్ని స్కూళ్ళకు పంపించడం మానేశారు. ఎన్నోచోట్ల బడిపిల్లలు తమంతట తామే సమ్మెలుకట్టి ఫాసిస్టువ్యతిరేక ప్రదర్శనాల్ని జరిపారు.

తాము చూపించిన దేశభక్తికోసం పిల్లల్లో ఎంతోమంది అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. జర్మను దురంతకులు అనేక మందిని జైళ్ళలోను, నిర్బంధ చెరసాలల్లోను (Concentration camps) వుంచారు. ఈ రాక్షస కృత్యంపట్ల తమ అసమ్మతిని తెలుపుతూ ఉన్న 7 గురు నార్వేబిషప్పులు తమ పదవులకు రాజీనామా ఇచ్చారు.

స్కూలు టీచర్లందరు ఫాసిష్టుటీచర్ల సంఘంలో చేరాలని ఉత్తర్వు జారీచేయబడింది. ఎప్పటి మాదిరిగానే నాజీలు ఇందులోనూ బోల్తాకొట్టారు. ఉన్న 10,500 టీచర్లలోను 10,000 టీచర్లు ఆసంస్థతో తమకెట్టి సంబంధంలేదని తెలియ జేశారు. ఎంతో మంది టీచర్లు బలవంతంగా పని చేయించుకోబడ్డానికి ఉత్తర నార్వేకు పంపబడుతున్నా, నార్వే టీచర్లు తమ పట్టును విడవలేదు.

స్కూళ్లన్నీ ఖాళీ!

తల్లిదండ్రులది పిల్లలది ఇదేపంథా. స్కూళ్లు ఖాళీ. ఫాసిస్టు అధికారులు ఏదో సాకుమీద స్కూళ్లకు శలవులిచ్చారు. మళ్ళీ స్కూళ్లు తెరవడంఅనేది ఇప్పట్లోఉందా?

బిషప్పులు రాజీనామా ఇచ్చింతర్వాత వాళ్లకి క్రిందిమెట్టులో వున్న మతగురువులు బిషప్పుల స్థానాల్లో పనిజేయాలని క్విస్లింగ్ మతశాఖా మంత్రి సూచించాడు. ఫలితంసున్నా. పైగా బిషప్పుల అరెస్టుల పట్ల అసమ్మతి సూచకంగా 600 పాస్టర్లు తమ ఉద్యోగాన్ని విసర్జించారు.

తరువాత లాయర్లవంతు వచ్చింది. క్విజ్లింగ్ లాయర్లు సంఘాల్లో వీరు చేరుతారా? "క్విజ్లింగ్ ప్రభుత్వం చట్టప్రకారం నార్వేప్రభుత్వం కాజాలదు" అనేలాయర్ల వాదన సుప్రీం కోర్టు మాజీసభ్యుడైన టి. టి. బొన్నెవి, తదితర ప్రసిద్ధిగాంచిన లాయర్లు ఒక స్టేటుమెంటును ప్రకటించారు. దాని సారాంశం "క్విజ్లింగ్ ప్రభుత్వం ప్రజల శత్రువు."

ఇంక నార్వే పత్రికలమీద విరుచుకుపడ్డారు. ఎంతోమంది జైళ్లల్లో వేయబడ్డారు. ప్రముఖులైన సంపాదకులు, రచయితలు తుపాకీ గుండ్లకు గురిఅయినారు. 20 రహస్యవార్తా పత్రికలు నార్వేలో అచ్చువేయబడుతున్నవి. రోజురోజుకు వాటి సర్క్యులేషన్ పెరుగుతూఉంది. దేశభక్తిని పురిగొల్పుతూ ఉన్న కరపత్రాలు విరివిగా పంచి పెట్టబడుతూ ఉన్నవి. గోడలమీద నినాదాలు, పద్యాలు పాటలు వ్రాయబడుతున్నవి. నార్వే కవులు తమ కర్తవ్యాన్ని మరచిపోలేదు.

నార్వే కార్మికులు, విద్యార్థులు, మతగురువులు, ఉద్యోగస్తులు, పిల్లలూ కలిసి సాగిస్తూ వున్న యీ బ్రహ్మాండమైన జాతీయ సంయుక్త సంఘటన క్విజ్లింగ్ ముఠాకు చీకాకు కలుగజేస్తూ ఉంది. మచ్చుకి ఒక కరపత్రంలోని కొంత భాగం ఈ దిగువ ఉదహరించ బడింది.

"ఫాసిస్టు హంతకుల బారినుండి నార్వేను విముక్తి గావించడం నార్వేదేశస్థులందరి ప్రధానకర్తవ్యం. వీలైనన్ని అన్ని విధాలా మన స్వేచ్ఛకోసం పోరాడుదాం. అదివరకుకంటె ఎక్కువ ఐక్యత మనలో ఏర్పడాలి, చలింపరాని విశాల జాతీయ సమరాంగణం నాజీలకు ప్రతికూలంగా నిర్మింపబడాలి. మన దారిలో ఎన్నోఆటంకాలున్నవి. అందువల్ల మహత్తరమైన త్యాగాన్ని చేసి ఫాసిస్టు ప్రతికూల పోరాటాన్నిద్విగుణీకృతోత్సాహంతోసాగిద్దాం. మనం సంయుక్తకృషిచే మన భవిష్యత్తుకోసం, టెర్బోవెన్ క్విజ్లింగ్ పెత్తనం లేని ప్రజా ప్రభుత్వం కోసం పోరాటం నడుపుదాం. స్వతంత్ర నార్వే స్థాపన కోసం ముందుకు నడుద్దాం."

నార్వేదేశభక్తుడు లార్సెన్ నాయకత్వం క్రింద ఒక గొరిల్లా సైనికుల పటాలం ఉత్తర నార్వేలో పనిచేస్తూందనీ, తినుబండారాలు సప్లయిచేసి ప్రజలు ఆపటాలానికి పూర్తిగా తోడ్పడుతున్నారనీ, క్రూరఅధికారుల పంజాలో పడకుండా ప్రజలే ఆ గొరిల్లా సైనికులను దాస్తూ ఉన్నారనీ, ఏప్రియల్ నెలాఖరిలో స్వీడన్ జేరుకున్న నార్వేదేశస్థులుచెప్పారు. దేశమంతటా కొత్తగొరిల్లా పటాలాలు ఏర్పడుతున్నవి. జర్మను రక్షణలు కట్టటానికి బలవంత పెట్టబడుతూ ఉన్న కార్మికులు తమ పారా సిపాయిలమీద విరుచుకుపడి అయుధాల్ని లాక్కొని పర్వత ప్రాంతాల్లో సంచరిస్తూ ఉన్న గొరిల్లాలతో కలసిపోతూ ఉన్నారు. 23 గురు ఉన్న ఒక గొరిల్లా పటాలం ఇటీవల ఫిన్లెండు, ఉత్తరనార్వేల మధ్యఉన్న రాకపోకల రహదారుల్ని ధ్వంసంచేస్తూన్నది. జర్మనుల వద్దనుండి లాక్కొనిన ఆయుధాలతో హఠాత్తుగా జర్మను మోటారు దళాలమీద దాడిచేసి నాజీలకు నష్టాలు కలుగజేస్తున్నారు. ఎంతోమందిజర్మనుల, క్విజ్లింగ్ అనుచరులైన దేశద్రోహుల ప్రాణాల్ని బలిదీసుకొంటున్నారు.

ప్రజా సైన్యం

దేశంలోపల ప్రజాసైన్యం ఏర్పడుతూంది. శత్రువులకు చిక్కకుండ తమ శక్తుల్ని సమీకరించు కుంటున్నారు. సరియైన అదనుకలిగేటప్పుడికి పెద్దతరహాలో నార్వేదేశ భక్తులు నాజీల మీద దెబ్బ తీస్తారు.

నార్వేలో గావించిన బీభత్సానికి క్విజ్లింగులమీద పగ సాధించుకుంటారు. స్వతంత్రజాతుల ఫెడరేషన్‌లో స్వతంత్ర నార్వే తన స్థానాన్ని అలంకరిస్తుంది. సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించే దాకా నార్వే ప్రజలు పోరాటన్ని సాగిస్తూనే ఉంటారు.

(మాస్కోన్యూస్‌నుండి)

జాతీయైక్యతను ఎలాసాధించాలి?

కామ్రేడ్ డాక్టర్ అధికారి

(గతసంచిక తరువాయి)

జాతీయకాంగ్రెసు ముందంజవేసి, చారిత్రాత్మకమైన బాధ్యతను యింతవరకు నెరవేర్చలేదు. స్వతంత్రభారతదేశంలో ప్రతిజాతి ప్రజలకు స్వయంనిర్ణయహక్కు, సమానహోదా, యితరులచే అణచబడకుండా స్వేచ్ఛ - ఇవి గ్యారంటీచేసే కార్యక్రమం పై దేశాన్నంతటినీ కాంగ్రెసు ఐక్యపరచలేకపోయింది. ఇందువల్ల జిన్నా, ముస్లింలీగ్ నాయకత్వం, హిందువులకు వ్యతిరేకంగా ముస్లిములను సమీకరించడానికి అవకాశం చిక్కింది. దేశానికి సంభవించిన యీప్రమాదసమయంలో జాతీయైక్యతను విచ్ఛిన్నం చేయడానికి వీరు పాకిస్థాన్ అను విడిపోయే హక్కును కోరగలుగుతున్నారు. చారిత్రకంగా పరిణామంచెంది ఒకే భూభాగం, ఒకేభాష, ఒకేవిజ్ఞానం, ఒకేమనస్తత్వం, ఒకే ఆర్థికజీవితం, గలిగిన ప్రజలను ప్రత్యేక జాతులుగా పరిగణించి, వాటికి స్వతంత్రపరిపాలనాహక్కు, రాజకీయంగా విడిపోయేహక్కు, ఉంటాయని గ్యారంటీ చేసినట్లయితే, మాతృదేశాన్ని ముక్కలు ముక్కలుగా విభజించే మార్గానికి దారితీయదు. పైగా వేర్వేరు జాతుల ప్రజలలో ప్రస్తుతం ఉన్న అవిశ్వాసాన్ని, అనుమానాన్ని, కాంగ్రెసు తొలగించినట్లయితే, వెంటనే కార్యరంగంలో యిప్పటికంటె ఎక్కువ ఐక్యతతో కలసి పని చేయడానికి పునాది వేయబడుతుంది. ఇంతే కాదు. స్వరాజ్యాన్ని సాధించిన తర్వాత, ఇండియా స్వేచ్ఛ గలిగిన వేర్వేరుజాతుల సమ్మేళనంగా, సోదరభావంతో, అభివృద్ధి చెందుతూంటే, ఇంకా ఎక్కువ ఐక్యత సాధ్యపడుతుంది. ప్రత్యేకజాతులకు విడిపోయే హక్కు ఉన్నట్లయితే దేశం విచ్ఛిన్నమైపోవడానికి దారి తీస్తుందని వాదించేవారు తమ సోదర దేశీయులను విశ్వసించడం లేదన్నమాట. కాంగ్రెసు ప్రత్యేకజాతుల హక్కులనుగురించి స్పష్టంగా ప్రకటించినట్లయితే, జిన్నాయొక్క పాకిస్థాన్ నినాదం పటాపంచలైపోతుంది. ఎందువల్లనంటే, పాకిస్థాన్ కోరికయొక్క మూలసూత్రాన్ని అట్టిప్రకటన అంగీకరిస్తుంది; ఎందుకు పాకిస్థాన్ కావాలంటున్నారో అది యిస్తుంది. సింధుప్రజలు, బెలూచ్ప్రజలు, పఠాన్లు, పంజాబీముస్లింలు, అవసరమని కోరితే విడిపోయేహక్కు పై ప్రకటనవల్ల యివ్వబడుతుంది కాని, ఒక్కవిషయం మరచిపోకూడదు. ప్రత్యేకజాతులు విడిపోయే హక్కును గుర్తించడంఅంటే అర్థం, వారు స్వతంత్రభారతదేశంలో యితర జాతులతో సమాన హోదాను కలిగియుంటారనీ, ఎవరూ తమను బంధించి యుంచరనీ, స్పష్టంగా అంగీకరించడమన్నమాట.

ఈ విధానం చీలిపోవడానికి దారితీయదు; ఐక్యతకు పునాది వేస్తుంది. దేశంమీదికి దండెత్తివచ్చే దురాక్రమణదారుల్ని అందరూ కలిసి ఎదుర్కొంటూ, స్వాతంత్ర్యపోరాటంలో కలసి పాల్గొనడానికి పై ప్రకటన దారితీస్తుంది. స్వాతంత్ర్యాన్ని సాధించినతర్వాత కూడా, వేర్వేరు జాతులు స్వేచ్ఛతో, యిష్టపూర్వకంగా సహకార మొనర్చుకొంటూ భారతదేశ సమ్మేళనాన్ని నిర్మించుకొన గలుగుతారు.

పాకిస్థాన్ నినాదంలోని మూలసూత్రం

జాతీయకాంగ్రెసు పై విధంగా ప్రకటించినట్లయితే, పాకిస్థాన్ద్వారా ముస్లిములు భారతదేశాన్నుంచి చీలిపోయి వేరుగా ఉండితీరాలి, అనే విషపూరిత ప్రచారాన్ని జయప్రదంగా ఎదుర్కోగలుగుతాం. ఎందువల్లనంటే, పాకిస్థాన్ కోరికయందలి న్యాయమైన సూత్రాన్ని సరాసరి అంగీకరిస్తున్నాం. పైన నిర్వచించిన రీతిని ఏ భూభాగంలోనైనా ముస్లిం మతస్థులు కలిసి ఒక జాతిగా నివసిస్తున్నట్లయితే వారు ప్రత్యేక రాజ్యాంగ పరిపాలనా హక్కును ఆంధ్ర, కన్నడ, మరాఠీ, బెంగాలీ ప్రజలమాదిరిగానే, కలిగియుంటారు. ముస్లిములు అల్పసంఖ్యాకులుగా ఉండే యితర రాజ్యాంగ భూభాగాలలో ముస్లిముల విజ్ఞానానికీ, వారి విద్యకూ, భాషకు తగిన రక్షణలుంటూ, వారి హక్కులు గ్యారంటీ చేయబడతాయి. ఇట్టి ప్రకటనచేస్తే, చైతన్యంపొందిన ముస్లిం ప్రజాసామాన్యం పూర్తిగా సంతృప్తి చెందుతారు. ఎందువల్లనంటే, ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు వారికి సమానహోదా, ఇతరులెవరూ పీడించకుండా సంపూర్ణస్వేచ్ఛ, ఉంటాయి. కాంగ్రెసు యీవిధంగా ప్రకటించి, స్వాతంత్ర్య సంపాదనకై యీప్రకటనకూడా తన కార్యక్రమంలో ఒకభాగం అని తెలియజేస్తూ, జాతీయప్రభుత్వాన్ని లాగుకొనే నిమిత్తం ముస్లింప్రజలు, ముస్లింలీగ్ కాంగ్రెసుతో కలసి కృషి చేయవలసిందని కోరినట్లయితే, జిన్నాయొక్క వాదనకు స్వస్తిచెప్పగలం. ఐక్యత సాధ్యమే కాదని వాదించే జిన్నాయొక్క బలం క్షీణించక మానదు. ముస్లిములకూ, భారతీయులకూ కూడా స్వాతంత్ర్యం కావాలని చెప్పే జిన్నాకు అప్పుడు పరీక్షసమయం వస్తుంది. ఐక్యతకై అతడు అంగీకరించి తీరాలి. అప్పుడు జరిగేది ఏమిటి? భారతప్రజలందరూ చేయి, చేయి కలిపి దేశాన్ని రక్షించుకొనే నిమిత్తం, తమ స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనే నిమిత్తం, తమ జాతీయ ప్రభుత్వంయొక్క నాయకత్వాన బ్రహ్మాండమైన పోరాటం సాగించుతారు. ఈవిధంగా భారతీయులందరూ కలిసి పోరాడటంద్వారా ఏర్పడేది ప్రత్యేకమైన పాకిస్థాన్గాని, ప్రత్యేకమైన హిందూరాజ్యంగాని కాదు. వేర్వేరు జాతులు స్వేచ్ఛగా, సోదరభావంతో, కలిసి నివసించే భారతసమ్మేళనం.

పాకిస్థాన్ యెడల రాజాజీ దృక్పథం

జిన్నాకోరేపాకిస్థాన్ అంగీకరిస్తూ, జాతీయ ప్రభుత్వంకొరకు కాంగ్రెస్-లీగ్ ఐక్యత కావాలని రాజాజీ అంటాడు. మనకూ, రాజాజీకి భేదం ఎక్కడ? రాజగోపాలాచారి లీగ్నాయకులవైపుతిరిగి, ఆనాయకులుకోరే పాకిస్థాన్ను యిచ్చివేయడమే మంచిదనీ, రాజనీతి అనీ వాదిస్తాడు. ఈ వైఖరివల్ల జిన్నాచెప్పే "రెండు జాతుల" సిద్ధాంతాన్ని (హిందువులంతా ఒక జాతి, ముస్లిము లొకజాతి అనే సిద్ధాంతం) అంగీకరించడం జరుగుతుంది. ఇందువల్ల ముస్లిములకు చీలిపోవడం తప్ప మరొకమార్గం లేదని ఒకవిధంగా అంగీకరించడం అన్నమాట. రాజాజీయొక్క ఉద్దేశం యిది కాదను మాట నిజమే. కాని రెండు చెడుగులలోను జిన్నాయొక్క పాకిస్థాన్ చిన్న చెడుగనీ, దానిని అంగీకరించడం రాజనీతిఅనీ చెప్పడంలో రాజాజీ భారతదేశాన్ని విభజించేమార్గాన్ని సమర్థిస్తున్నాడనీ, దేశాన్ని యిప్పటికంటె ఐక్యసంఘటనకు దారితీసే మార్గం యిదికాదనీ, కాంగ్రెసువాదులు అభిప్రాయపడ్డారు. హృదయపూర్వకంగా కాంగ్రెసు-లీగ్ ఐక్యతకై రాజాజీ ధైర్యంతో ముందుకు రావడంవల్లను, యితడే పెద్దకాంగ్రెసునాయకు లందరికంటె ముందు సమస్యా పరిష్కారానికి పూనుకోవడంవల్లను, ముస్లిం ప్రజాసామాన్యం యీతనిని ఎక్కువగా బలపరిచారు. కాని యీకారణంవల్లనే కాంగ్రెసు వాదులలో అత్యధిక సంఖ్యాకులు యీతనిని విచ్ఛిన్నకారిగా పరిగణించారు. రాజాజీ యిట్టివాడేనని గాంధీవాదులు, హిందూ మహాసభవారు ఖండిస్తున్నారు. కాంగ్రెస్-లీగ్ ఐక్యతకై సదుద్దేశంతో రాజాజీచేసే ప్రచారం అంతా జాతీయశక్తుల విచ్ఛిన్నానికే దారితీస్తుందని వీరివాదన. పాకిస్థాన్ విషయంలో రాజాజీ దృక్పథం ఎక్కడ లోపభూయిష్టమైనదంటే నాయకులకు, నాయకులకు, మధ్య జరుగవలసిన ఒడంబడికయొక్క స్వభావాన్ని యిది కలిగియుంది. ముస్లిం ప్రజాసామాన్యానికి న్యాయం కలుగజేస్తూ భారతదేశ ఐక్యతను కూడా పెంపొందించి బలపరిచే మార్గాన్ని కాంగ్రెసు వాదుల యెదుట రాజాజీ పెట్టలేకపోయాడు.

మనం సూచించే పరిష్కారం

అయితే యీసమస్యను మనం ఎలా పరిష్కరించుతాం? స్వతంత్ర భారతదేశంలో వేర్వేరుజాతులు సమానహోదా, స్వేచ్ఛ, కలిగియుండే హక్కును మనం గుర్తిస్తాం. ఈ విధంగా పాకిస్థాన్ కోరికయందలి మూలసూత్రాన్ని మనం అంగీకరించుతాం. ఈ వైఖరిని కాంగ్రెసు తీసుకుంటే, జిన్నా నిరాకరించలేడు. ఇదేవిధంగా కాంగ్రెసువాదులలో అధికసంఖ్యాకులు, మన సూచనలో దేశీయులందరూ చీలిపోకుండా ఐక్యపడడానికి అవకాశం ఎలా వుందో గ్రహించగలుగుతారు. ముస్లింప్రజలకు మనం చెప్పేదేమంటే: పైన నిర్వచించిన విధంగా ప్రతిజాతికి స్వేచ్ఛ, సమానహోదా, ప్రత్యేక రాజ్యాంగ పరిపాలన యివ్వడానికి కాంగ్రెసు సిద్ధంగా ఉన్నది. ఈ విధంగా ముస్లింజాతులు ప్రత్యేకమైన రాజ్యాంగ పరిపాలన యేర్పరచుకోవడానికి, ఇతరరాష్ట్రాలలో ముస్లిం విజ్ఞానం, ముస్లిం విద్య, ముస్లిం భాష - వీటికి తగిన రక్షణ యివ్వడానికీ గ్యారంటీ ఉంటుంది. కాని యీహక్కులు మీకు రావాలంటే దేశానికి స్వాతంత్ర్యం కావాలి. దానిని కాంగ్రెసు - లీగ్ ఐక్యతద్వారా మనం సాధించాలి. కాబట్టి అన్నిజాతుల స్వయంనిర్ణయ హక్కును ఆధారంగా తీసుకొని కాంగ్రెసుతో చేయి చేయి కలుపవలసిందని మీరు లీగ్ను ఒప్పించండి. అప్పుడు అందరమూ కలిసి స్వాతంత్ర్యం సంపాదించగలుగుతాం. హిందువులతో మనం ఏమి చెపుతామంటే; కాంగ్రెసుసంస్థ ఐక్యతకు నిలబడుతుంది; దేశం తుత్తునియలుగా చీలిపోవడం కాంగ్రెసు కోరదు. కాని దీనిని సాధించడానికి స్వాతంత్ర్య సంపాదనకు మార్గం. వేర్వేరు జాతులు కలిసి పోరాడుతూ, ఇష్టపూర్వకంగా సహకార మొనర్చుకోవడం. భారతదేశంలో ఉన్న వివిధజాతులు స్వేచ్ఛతోను, సమానహోదాతోను, అభివృద్ధిచెందే హక్కును గుర్తించడంవల్లనే భారతదేశంయొక్క ఐక్యత స్వాతంత్ర్యము, సాధ్యమవుతాయి. అప్పుడే వాటిని నిలబెట్టుకోగలుగుతాం. కాబట్టి మనం యీ హక్కును సుహృద్భావంతో గుర్తించుదాం. గుర్తించి అన్యోన్య సహకారంపై ఆధారపడే స్థిరమైన ఐక్యతను నిర్మించుదాం. శ్రీ రాజగోపాలాచారిలో సరియైన రాజకీయాలోచన అధికమైన దేశభక్తి, ఉండడంవల్లనే అతడు కాంగ్రెసు - లీగ్ ఐక్యతయొక్క ప్రాముఖ్యతను తక్షణమే దాన్ని సాధించవలసిన అవసరాన్ని గుర్తించాడు. ఈ సుగుణాలే ఆయనను నేడో రేపో పై సిద్ధాంతాలను అంగీకరించేటట్లు చేస్తాయి.

ముగింపు

భారతదేశం ఏకఖండంగా వుండాలనీ, దానిని విభజించడానికి వీలులేదనీ, గాంధీగారంటారు. ఇది ఆయనయొక్క మతసిద్ధాంతం. ఈ మతసిద్ధాంతాన్ని గాంధీజీ ఎలాగు రక్షించాలని కోరుతున్నారు? పాకిస్థాన్ నినాదాన్ని ఎలాగు ఆయన ఎదుర్కోదలచుకున్నారు? దానివెనుక గల న్యాయమైన హక్కును నిర్లక్ష్యము చేయడంద్వారా; ముస్లింజాతుల ప్రత్యేక రాజ్యాంగ పరిపాలనాహక్కును నిరాకరించడం ద్వారా దీనివల్ల ద్వేషం, ఘర్షణ, ఎక్కువ అవుతాయి. ఇక జిన్నా తనపాకిస్థాన్కొరకు ఎలా పోరాడదలచుకున్నాడు? ముస్లింప్రజల స్వాతంత్ర్యం గొరకు అత డేలాగు పోరాడదలచుకున్నాడు? ముస్లిం ప్రజాసామాన్యంలో వేరుపడడంతప్ప గత్యంతరంలేదంటూ ప్రచారం చేయడంద్వారా కాంగ్రెసుకూ - లీగ్కూ మధ్యగల విభేదాన్ని ఇంకా యెక్కువచేయడం ద్వారా ఈ విధానం వల్లకూడా ద్వేషం, ఘర్షణలు ఎక్కువ అవుతాయి.

ఈ క్లిష్టసమయంలో గాంధీజీ చూపించే మార్గంగాని, జిన్నా చూపించే మార్గంగాని, దేశాన్ని ముందుకు తీసుకొని పోజాలదు. మన దేశం మీదికి అతి దుర్మార్గమైన శత్రువు దుమకడానికి సిద్ధంగా వున్నాడు. నిరంకుశాధికార వర్గం మననెత్తిమీద బిగించుకొని కూర్చొని, అధికారం చలాయిస్తోంది. దేశీయులు తీవ్రంగా ఫాసిస్టులను ప్రతిఘటించకుండా యీ నిరంకుశాధికారవర్గం ఆటంకాలు కలిగించుతోంది. పూర్తియైన ప్రజా ప్రతిఘటన ఉంటేనే ఇండియాకు బర్మాగతి పట్టకుండా చేయవచ్చునను యధార్థాన్ని వీరు గ్రహించకుండా వున్నారు. ఇక మనజాతీయనాయకులు నిరంకుశాధికార వర్గాన్ని తీవ్రంగా ఖండించి, చేతులు ముడుచుకొని కూర్చున్నారు. బ్రిటిషుప్రభుత్వపు మొండి పట్టుదలవల్లను, కార్యశూన్యతవల్ల యేర్పడిన ఆశాభంగమువల్లను, నాయకులు అహింసాయుతమైన "పోరాటాన్ని" ప్రారంభింప నిశ్చయించుకున్నారు. (ఈవ్యాసం ప్రకటించబడిన తరవాత బొంబాయి ఎ. ఐ. సి. సి. లో "పోరాట తీర్మానం ఆమోదించబడింది.) ఈ పోరాటంవల్ల బ్రిటిషుప్రభుత్వం స్వాతంత్ర్యాన్ని యిస్తుందనీ, అప్పుడు జయప్రదంగా ఫాసిస్టు దురాక్రమణదారులను ఎదుర్కో వచ్చుననీ, జాతీయనాయకుల అభిప్రాయం. ఈ అభిప్రాయం సరియైనదే కాని అవలంభించిన మార్గం మట్టుకు యిందుకు దారితీయదు. నేటిపరిస్థితులలో "అహింసాయుత పోరాటం"వల్ల నిరంకుశాధికార వర్గం లొంగిరాదు. దానివల్ల దేశంలో ఇప్పటికంటె యెక్కువగా అనైక్యత వ్యాపించుతుంది. ప్రపంచమందలి అభివృద్ధి శక్తుల సహకారం నుంచి మనం దూరమైపోతాం. ఈ మార్గాన్ని అవలంబిస్తే, దేశంలో జాతీయశక్తుల విచ్ఛిన్నం యేర్పడుతుంది; ఐక్యత కాదు. నిరంకుశాధికార వర్గాన్ని లొంగదీయలేకపోవడమే కాకుండా వారు మరింత బలపడతారు. ఈమార్గంవల్ల బ్రిటిషుప్రజల హక్కు

సోవియట్ వీరబాలిక

'వీరా'

ఎల్లప్పుడూ అందరికంటె ముందుగా రెడ్ ఆర్మీకి స్వాగతం యిచ్చే భాగ్యం పసిపిల్లలదే. ఊరి పొలిమేరలు దాటి పరుగెత్తుతూ, సంతోషంతో గంతులు వేస్తూ, తమ తండ్రుల్ని, అన్నల్ని గుర్తించి ఉబ్బి తబ్బిబ్బులయ్యేది వాళ్ళే. మెరుస్తూ వుండే వాళ్ల కళ్ల ఆశలు వాళ్ళ జీవితాల్లో ఎంత విలువ గలవో తెలుపుతాయి.

అటువంటి ఒక్క అమూల్యమైన క్షణంలో 13 యేండ్ల వయస్సు గల "వీరాగొంటరెంకో" అనే పేరుగల సోవియట్ బాలిక వీరోచిత కృత్యాన్ని గావించింది.

"మెకాటిరెనావాకా" అనే పేరుగల వూళ్లో వీరా నివాసం. ఊరికి చివర వాళ్ళ యిల్లుంది. దాన్ని జర్మనులు గుర్రాల కొట్టంగా వాడారు. వాళ్ళ స్కూలు భవనం ఉక్రేనియన్లను వుంచే చెఱసాలగా మార్చబడింది. బళ్ళో తాను, తన స్నేహితులు కూర్చున్న బల్లల్ని ఫాసిస్టులు తగలబెట్టారు. పసి పిల్లల హృదయాల్ని ఉర్రూతలూగించే బొమ్మల పుస్తకాలకి నిప్పంటించారు ఆ దుష్టులు. విశాల ప్రపంచ మెల్లాంటిదో తాను మొదట తెలుసుకున్న గోళాన్ని (Globe) ముక్కలు ముక్కలు చేశారు. పసి పిల్లలకు పరమ శత్రువులు కారూ, జర్మను నాజీలు!

యుద్ధంలో పిల్లలు—

తమ యిళ్లు ధ్వంసం గావడం, వీధులు మంటలపాలు గావడం చూచిన పిల్లలు యుద్ధ బీభత్సానికి అలవాటు పడ్డారు. ఒకనాటి రాత్రి వీరా, చెల్లి గాల్యా, తమ్ముడు ల్యోన్యాలు తుపాకుల కాల్పుల ధ్వనులు విని నిద్రనుండి లేచారు. త్వర త్వరగా దుస్తులు వేసుకొని బయటికి పరుగెత్తుకు వచ్చారు. ఆకాశమంతా యెర్రబారి వుంది. ఫిరంగుల మ్రోతలు చెవులలో గింగురు మంటున్నవి.

ఎడతెగని పోరాటం మూడు రోజులు జరిగింది. వాళ్ళ యిళ్ళ కప్పులమీదుగా తుపాకి గుండ్లు తుర్రున యెగిరిపోతున్నవి. పిల్లలందరు పాతరలో ఒకమూల ముడుచుకొని కూర్చున్నారు.

నాల్గోరోజున వీధంతా అలజడిగా వుంది. జర్మన్లు "రష్యన్లు వస్తున్నారు బాబో!" అని అరుస్తూ అటూ యిటూ పరుగెత్తుతున్నారు.

ఏమి జరుగుతూ వుందో చూద్దామని పిల్లలందరు పాతరలోంచి లేచి బయటికి వచ్చారు. గడ్డివామెక్కి చూసేటప్పటికి, ఊరికి కొద్ది దూరంలో వున్న కొండ మీద గుర్రాల మీద స్వారీ చేస్తూ పోతూవున్న నల్గురు సైనికులు కనబడ్డారు. వారు రెడ్ ఆర్మీ స్కౌట్లు. చూస్తూ వుండగానే మందుగనులు పేలిన ధ్వని వచ్చినది. నల్ల మట్టి, దుమ్ము పైకి లేచాయి. పొగ సద్దుకునేటప్పటికి గుర్రాల జాడగాని, రెడ్ ఆర్మీ సైనికుల జాడగాని లేదు.

అంతా నెమ్మది బడిం తరవాత వీరా ఊళ్ళో వున్న తతిమ్మా పిల్లలు ఒక బండి (Sledge)ని యీడ్చుకుంటూ కొండవైపు పరుగెత్తారు. అస్పష్టంగా మూలుగుతూ వున్న ధ్వని వినిపించింది.

"పంది ఏమో అది?" అని ఒక చిన్న పిల్ల అంది.

"నీ మొగంలెద్దూ! తెలివి తేటలు!" అని చటుక్కున అందుకుంది వీరా.

మళ్ళీ మందు గనులు పేలిన ధ్వని పిల్లలందరు హడలుకొని యిళ్ళకు పరుగెత్తారు. వీరా మాత్రం చలించకుండా అక్కడే వుండిపోయింది.

పరిస్థితులు కొంత శాంతించిన తరువాత పొట్టమీద దేకుతూ రాళ్ళ వెనుక పడి వున్న రెడ్ ఆర్మీ స్కౌట్లదగ్గర చేరుకుంది.

బలమైన గాయాలు తగిలాయి వాళ్ళకు. స్పృహ తప్పి పడి వున్నారు. ఎంతోసేపు ప్రయత్నం చేసిన తరువాత చిట్ట చివరకు ఒకడు కొద్దిగా కదిలాడు.

"చిట్టి చెల్లీ! నా కోటును పట్టుకొని నన్ను కొండకిందకు యీడ్చుకుపోతావమ్మా!" అని అన్నాడు అతను నీరసంగా.

ఊళ్లో చివర వున్న యింటి కిటికీలోగుండా చుట్టుపక్కల ప్రదేశాన్నంతా దుర్భిణీ యంత్రముతో గమనిస్తూ చూస్తూవున్న జర్మన్ పారావారు టెలిఫోన్ యెత్తాడు. జర్మన్ భాషలో యేదో మొరిగాడు. కొండ మలుపులో రక్తసిక్తమైన రెడ్ఆర్మీ మనిషిని స్లెడ్జి (ఒక రకమైన బండి) మీద యీడ్చుకుంటూ, మంచు మీద దేకుతూ కదలుతూ వున్న చిన్న పిల్లవాడి కళ్ళకు కనపడింది. మళ్ళీ టెలిఫోనులో యేదో మొరిగాడు. కొద్ది నిమిషాలు గడిచిన తర్వాత పిల్లకు సమీపంలోనే ఢాం, ఢాం అని శబ్దమయింది. భూమి పగిలి, తనను యీడ్చుకుంటూ వుందేమో అనిపించింది ఆ పిల్లకి. అంతా చీకటి. భయంకరంగా వుంది. కాసేపు తాళుకుంది. కళ్లు మూసుకుంది. తిరిగి కళ్లు తెరిచేసరికి ఆకాశం కనబడింది. చుట్టుపక్కల మంచంతా పొగ, మసిపూసినట్లు అయింది.

"నువ్వు పారిపో అమ్మాయీ!" అన్నాడు గాయపడ్డ స్కౌటు. కాని ఆ చిన్న పిల్ల అల్లా యెందుకు చేస్తుంది?

పేలిన మందు గనులవల్ల రాళ్లు, మట్టి ముద్దలు, దయ్యం తరుముకొస్తూవున్నట్లు ఆమె వెనకాలే లేచాయి.

దేకుతూనేవుంది—

ఆబరువు యీడ్చుకుంటూ ఆపిల్ల దేకుతూనే వుంది. అప్పుడు ఒక్కొక్క క్షణం ఒక్కొక్క యుగంలాగా తోచింది. మంచుమీద రక్తంతో దారిపడింది.

పక్కన రోడ్డుగుండా ఒక జర్మను మోటారు సైకిలువాడు పరుగుమన్నాడు. కొందరు జర్మను సైనికులు అతనివెనుకనే నడుస్తూపోతున్నారు. వాళ్ళల్లో ఒకడు మంచు మీదపడిన రక్తధారను యితరులకు చూపించ బోయాడు. తక్కినవాళ్ల బిగ్గరగా అరచారు. అందరూ వడిగా పరుగెత్తిపోయినారు.

గాయబడిన మనిషి ప్రక్కనే కాసేపు విశ్రాంతి తీసుకోడానికి ఆగింది వీరా.

"మంచుతో ముద్ద అయిపోయినారా? అయ్యో!" అంది దీనస్వరంతో.

ఆమనిషి కళ్లుమూసుకుపోయినట్లు చూసింది.

"మీరు కళ్లు మూసుకోవద్దండి. నాకొక్కతెకూ భయం వేస్తూవుంది." అంది భయకంపిత స్వరంతో.

మళ్లీ పళ్ల బిగపట్టి స్లెడ్జిను యీడ్చుకుంటూ దేకింది. చిట్టచివరకు యిల్లు చేరుకుంది. తండ్రి పుత్రోలు బయటికివచ్చి యిద్దర్నీ లోపలికి చేర్చాడు.

రక్తంతో తడిసిన దుస్తుల నన్నింటిని తీసివేసివెనకాల తోటలో జర్మన్ల కళ్ళబడకుండా దాచేశారు. తమ్ముడు ల్యోన్యా రెడ్ఆర్మీ మనిషి యొక్క ఆయుధ పరికరాల్ని తీసి ఒకచోట గుర్తుపెట్టుకొని మంచుక్రింద పూడ్చేశాడు.

కాలికి బాగా గాయం తగిలిందతనికి. ఎంతో కష్టంతో బూడ్సు తీసేశారు. వీరా నీళ్లు కాగబెట్టింది. నీళ్లల్లో పోసి, ముద్దయిన అవయవాలకి వుపచారం చేసింది. తన చిన్న చేతులతో నేలమీద పడ్డ నెత్తురు చుక్కల్ని కడిగేసి మట్టి పూసింది.

ఇంత ఎండు గడ్డి తెచ్చి దానిమీద తెల్లటి దుప్పటివేసి మెత్తని పక్క తయారు చేసింది. రెడ్ఆర్మీ మనిషికోసం. కప్పుకోవడానికి తన దుప్పటి యిచ్చింది. ప్లేటు, గ్లాసు శుభ్రంగా కడిగేసి పొరుగింటివారివద్దనుంచి కొంత పాలు గ్లాసు తేవడానికి పోయింది. తమ యింట్లో వున్నవన్నీ జర్మనులు దోచుకుపోయినారుగా!

ఆ రాత్రింతా మేలుకొని వీరా, ఆమెతల్లి, పొరుగింటావిడ, ఆ గాయబడ్డ మనిషిదగ్గరే వుండి శుశ్రూష చేశారు. వీరాని పోయి పడుకోమన్నా ఆ పిల్ల వినలేదు.

నడురాత్రిలో "జర్మనులు!" అని అరిచారు యెవరో.

అంతే. వీరాకు స్పృహ తప్పింది. తరువాత ఏమి జరిగిందో ఆ పిల్లకు తెలియదు. పెద్దయెత్తుని జ్వరం వచ్చింది.

………వెలుపల ఘోర యుద్ధం. ఇంటి వెనకాలే తుపాకి కాల్పుల మ్రోతలు.

రెడ్ ఆర్మీ మనిషికి ఒళ్లు తెలియలేదు. అటూ ఇటూ దొర్లుతూనే వున్నాడు. సందిలో వున్నవాడిమాదిరి "గుర్రాలు జాగ్రత్త! వాటికి దెబ్బలు తగులకుండా చూడాలి!" అంటూ వాగుతున్నాడు.

పిల్లకు స్పృహ తప్పి—

ఆ గదిలోనే వీరా స్పృహతప్పి పడివుంది. ఆ యెక్కువ జ్వరంలో జుట్టు విరబోసుకొని, వికారమైన గడ్డాలతో 30, 40 మంది జర్మను పిశాచులు తనను వెక్కిరిస్తూ, నాట్యం చేస్తున్నట్లు ఆమెకు కనబడింది. రెండు వారాల దాకా ఆమె బ్రతుకుతుందనే ఆశ యెవ్వరికీ లేదు.

చివరకు ఆమెకు ప్రపంచం తెలిసేటప్పటికి వెలుతురు, సంతోషం, యింట్లో నాట్యం చేస్తున్నవి. రెడ్ఆర్మీ మనుష్యులు చాలామంది వున్నారు. ఒకడు ఫిడేలుమీద చక్కని పాట వాయిస్తున్నాడు. రెండు దినాల క్రితమే రెడ్ ఆర్మీ సమీపంలో వున్న ఒక ముఖ్యమైన రైల్వే జంక్షన్ని పట్టుకున్నది. వీరాకి చాకలెట్లు బిస్కత్తులు, చలి నుంచి కాపాడే జాకెట్టు బహుమతిగా తెచ్చారు రెడ్ఆర్మీ మనుష్యులు. ముందర యిదంతా అయోమయంగా వుంది వీరాకు. మెల్లగా కొంతసేపటికి జరిగిన విషయం అంతా జ్ఞప్తికి వచ్చింది. అటు పొర్లి గాయపడ్డ రెడ్ఆర్మీ స్కౌటు పడుకున్నవైపు చూచింది. అతను కనబడలేదు.

"ఆ అన్న ఏడీ?" అని అడిగింది మెల్లిగా.

జరిగిన విషయం అంతా చెప్పారు. రెడ్ఆర్మీ సైనికులు వూళ్ళో ప్రవేశించగానే తమ్ముడు వెనుక దొడ్డికి వెళ్ళి పూడ్చిపెట్టిన ఆయుధ పరికరాల్ని తిరిగి తెచ్చాడు. వాళ్ళ అమ్మ రక్తసిక్తమైన సైనికుదుస్తుల్ని పుతికి నబ్బుతో శుభ్రం చేసింది. నర్సులు వైద్యులు తీసుకువచ్చి……… రెడ్ఆర్మీ ముందుకు చొచ్చుకుపోయి ఇంకా కొన్ని జనపథాల్ని నాజీరాక్షసుల బారి నుండి తప్పించింది. అందువల్ల యుద్ధం ముందురంగంలో జరుగుతూవుంది. కాని రెడ్ ఆర్మీ సైనికులు తమ కామ్రేడ్ ప్రాణాల్ని కాపాడిన వీరాను మరచిపోలేదు. సైనికకేంద్ర శిబిరానికి పోయే లైజాన్ పుద్యోగి, గాయపడ్డ సైనికుని తీసుకొనిపోయే నర్సు, రెడ్ ఆర్మీ సైనికుడు-ఎవరు ఆవూరి దారిగుండా పోయినా సరే ప్రతిఒక్కరూ వీరాను చూచి తమకృతజ్ఞతను తెలుపుతూ బహుమతుల్ని యిచ్చి పోయేవారు.

ప్రొద్దునో, సాయంకాల మప్పుడో, లేక ఒక్కొక్కప్పుడు అర్ధరాత్రివేళో, వీరా నివసిస్తున్న యింటితలుపును మెల్లగా తట్టి "వీరా నివసించేది యీయింట్లోనేనా?" అని ఎవరో ఒక్కరు పదే పదే అడుగుతూ వుండేవారు. అదివరకు ఎన్నడూ పరిచితులుకానివారు రకరకాల బహుమతులు తెచ్చి బుజ్జి వీరబాలిక వీరాకు సమర్పించిపోయేవారు.

ఈ చిన్నపిల్లను చూచినప్పుడల్లా ఆక్రమిత సోవియట్ ప్రదేశంలో నాజీల నరకబాధల్ని అనుభవిస్తూ వున్న చిట్టిచెల్లెళ్లు ఎంతోమంది జ్ఞాపక మొచ్చేవారుకామోసు వారికి. వాళ్లందరి విముక్తికోసమేగా రెడ్ఆర్మీ పోరాడేది! కృతజ్ఞతాపూర్వకంగా సున్నితంగా వాళ్లు వీరాని ముద్దు పెట్టుకుంటూ వుంటే, ఆమె వీళ్ల స్వంతప్రాణాల్నే కాపాడిందా అనిపిస్తుంది చూపరులకు.

వీరాచే కాపాడబడిన వ్యక్తిని వాళ్లు స్వంతముగా ఎరుగరు. కాని వాళ్లకో ఆమెయెడల ఎంతోకృతజ్ఞత. ఆకాపాడబడ్డమనిషి తమ రెడ్ ఆర్మీవాడుగదూ! అంతకుమించి మరేంకావాలి?

కయ్యూరు 'డే'

తుండ్రులో మాలపల్లె చర్చిదగ్గర 7-8-42న కామ్రేడ్ గో. నరసింహారావు అధ్యక్షతక్రింద సభ జరిగింది. కయ్యూరు వురిశిక్షలను రద్దుచేయవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయబడింది. గ్రామస్థుల సంతకాలతో గవర్నరుకు అర్జీలు పంపబడ్డవి.

ఈ సందర్భంలోనే గన్నవరం తాలూకాలో తేలప్రోలు, వెల్దిపాడు, యిందుపల్లి, కాటూరు, చినవోగిరాల గ్రామాల్లో సభలు జరిగాయి.

మహజర్లు వీరవల్లి ఫిర్కాలో తేలప్రోలు, అంపాపురం, పెదఓగిరాల, తిప్పనగుంట, కొయ్యగూరపాడు, గారపాడు, నిరివాడ, ఆరుగొలను గ్రామాలనుంచి, గన్నవరం ఫిర్కాలో పొట్టిపాడు, ఆత్కూరు, అవటపల్లి, బహుబలేంద్రగూడెం, వీరపనేనిగూడెం, బుద్ధవరం గ్రామాలనుంచి, ఉయ్యూరు ఫిర్కాలో 6 గ్రామాలనుంచి, కపిలేశ్వరపురం ఫిర్కాలో 2 గ్రామాలనుంచి అర్జీలు వెళ్ళినవి.

(4 వ పేజీ తరువాయి)

లకు, భారతీయుల హక్కులకు, భంగం వాటిల్లుతుంది. ఫాసిస్టు నరహంతకులు మాత్రం మందహాసంతో సమయంకొరకు నిరీక్షిస్తూ కూర్చుంటారు.

ఈ ప్రమాదం జరుగకుండా యిప్పుడుకూడ కృషిచేయవచ్చును. కాంగ్రెసుసంస్థ ఈ ఆఖరు నిమిషంలో సహితము జాతీయైక్యతను సాధించాలి. ప్రత్యేకజాతుల స్వయంనిర్ణయసూత్రాన్ని ఆధారంగా తీసుకొని, కాంగ్రెసు - లీగ్ ఐక్యతను నెలకొల్పాలి. ఆ సూత్రాన్ని అంగీకరిస్తే జాతీయైక్యత తప్పక సాధ్యమవుతుంది. మన దేశాన్నంతటినీ, ప్రపంచమందలి స్వాతంత్ర్యప్రియుల సహకారంతో, సంపూర్ణ స్వాతంత్ర్యం వైపు నడిపేమార్గం, యిదొక్కటే. మరొకమార్గం లేనేలేదు.

పశ్చిమ గోదావరిజిల్లా ప్రజారక్షణ శిబిరం, పెదపాడు.

అ. భా. కమ్యూనిస్టుపార్టీ పశ్చిమగోదావరి జిల్లా కమిటీ యాజమాన్యమున శిబిరాన్ని ఈ నెల 1 వ తేదీన ప్రారంభించి 20 వ తేదీ వరకూ అనగా 20 రోజులు నడుపబడింది.

ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో ఫాసిస్టువ్యతిరేక పోరాటములో పాల్గొనుటకు, జాతీయైక్యత ద్వారా జాతీయ ప్రభుత్వస్థాపన చేయుటకు అవసరమైన ప్రజాసంఘటనకు వెంటనే పూను కోవాలి. ఇందుకై ప్రజారక్షణ, సంఘాలను వలంటీరుదళాలను ఏర్పాటు చేయాలి. ఈ కర్తవ్యమును నెరవేర్చుటకై జిల్లాలోని ఉత్సాహవంతులను యువకులను ఏరి తగిన శిక్షణను ఇచ్చుటయే ఈ శిబిరం యొక్క ఉద్దేశ్యం.

శాంతిరోజుల్లో మామూలుగా నడిపే రాజకీయ ఆర్థిక పాఠశాలలవలెగాక, ప్రస్తుత కర్తవ్యములను ఆచరణలో జయప్రదంగా నిర్వహించుటకై వెంటనే అవసరమైన శిక్షణయే ఈ శిబిరంలో ఇవ్వబడింది. అనగా సిద్ధాంతములలోనే కాలం అంతా గడుపకుండా ప్రతిరోజు ఎక్కువభాగం ఫాసిస్టు వ్యతిరేక ప్రచారక పద్ధతులు, వలంటీరు డ్రిల్లు, ప్రథమ చికిత్స, విమానదాడి రక్షణలకు ప్రాధాన్యత ఇవ్వబడింది.

శిక్షణ పొందుటకు వచ్చిన యువకులు మొత్తం 23 రు. ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, తణుకు, నర్సాపురం తాలూకాల నుంచి వీరందరూ తీసుకోబడ్డారు. కొవ్వూరు, చింతలపూడితాలూకాల నుంచి ఎవరూ రాలేదు. శిబిరశిక్షణకు నిలువలేక ఇద్దరు మొదటివారంలోనే వెళ్ళిపోయారు. ఒకరికి జబ్బుచేసి ఒకటవ వారంలో శిబిరాన్ని విడిచి పెట్టారు. చివర వరకూ ఉండి పూర్తిశిక్షణ పొందినవారి సంఖ్య 20.

ప్రారంభం

పార్టీ సూచనల ప్రకారం, అందరూ జూలై 31 వ తేదీ సాయింత్రమునకు రాక పోవుటవల్ల మొదటిరోజు కార్యక్రమం సరిగా జరుగలేదు. కామ్రేడ్ వెంకటాచారి యం. ఎ. ప్రిన్సిపాల్‌గా నియమించ బడ్డారు. కమ్యూనిస్టుపార్టీ పూర్వ, ప్రస్తుత కార్యక్రమాన్ని గురించి నేటి ప్రజల కర్తవ్యాన్ని గురించి ప్రిన్సిపాల్ మొదటిరోజు సభలో ఉపన్యసించారు.

దినసరి కార్యక్రమం

ఉదయం :

4-20	గంటలకు నిద్రనుండి లేచుట.
4-30 6-0	కాలకృత్యాలు, వ్యాయామం, స్నానం.
6-0 7-0	వలంటీరు డ్రిల్లు
7-0 7-30	టిఫిన్
7-30 8-30	రాజకీయ భూగోళం
8-30 9-30	ప్రస్తుత రాజకీయ సమస్యలు
9-30 10-30	ఫాసిజం. సోవియట్ యూనియన్
10-30 11-30	సమిష్టి పత్రికా పఠనం
11-30 12	భోజనం

మధ్యాహ్నం

12 1-30	విశ్రాంతి
1-30 2-30	విమాన దాడిరక్షణ
2-30 4-30	ప్రథమ చికిత్స, బుర్రకథలు
4-30 5-30	ప్రత్యేక వలంటీరు శిక్షణ, నోట్సువ్రాసు కొనుట

సాయింత్రం

5-30 7-30	విశ్రాంతి, షికారు, భోజనం

రాత్రి

7-30 8-30	ఉపన్యాసకులుగా తయారు చేయు శిక్షణ నోట్సు
8-30 9-30	బుర్రకథలు
9-30	నిద్ర

పై కార్యక్రమం ప్రకారం, ప్రతిరోజు 11 గంటలు పనిచేయటం జరిగింది.

బోధింప బడిన విషయాలు

1. ఫాసిస్టు వ్యతిరేక ప్రచారక పద్ధతులు, 60 గంటలు
   ఏ. బుర్రకథలు
   బి. పాటలు, విచిత్ర వేషాలు
   సి. ఉపన్యాస పద్ధతులు
2. ప్రథమ చికిత్స 25 గంటలు (సిద్ధాంతం, ఆచరణ)
3. విమాన దాడిరక్షణ 15 గంటలు
4. వలంటీరు శిక్షణ 20 గంటలు

ఇవిగాక ప్రత్యేక వలంటీరు శిక్షణ ప్రతి సాయింత్రం 1 గంట ఇవ్వబడింది.

రాజకీయ విషయాలు

1. రాజకీయ భూగోళం.
2. జాతీయ ఉద్యమం, మైనారిటీల సమస్య
3. యుద్ధ స్వభావంలో వచ్చిన మార్పు (సామ్రాజ్యవాద యుద్ధం ప్రజాయుద్ధం) క్రిప్సురాయబారం.
4. ప్రస్తుత రాజకీయ ఆర్థిక కార్యక్రమం, ప్రజారక్షణ, వలంటీరు సంఘాల ఆవశ్యకత, నిర్మాణం, నాయకుల అరెస్టువల్ల ఏర్పడినసూతన పరిస్థితులలో మనకర్తవ్యం
5. ఫాసిజం పుట్టుక, అభివృద్ధి
   ఇటలీ, జర్మనీ, జపాను దేశాల్లో ఫాసిస్టు ఉద్యమం.
6. సోవియట్ యూనియన్, సోవియట్ ప్రజా స్వామికం, సోవియటు విదేశాంగ రాజకీయాలు, పరిశ్రామిక వ్యావసాయిక అభివృద్ధి, రెడ్ఆర్మీ సోవియటు యుద్ధగమనం
7. చైనా స్వాతంత్ర్య పోరాటం సంయుక్త సంఘటన గోరిల్లాయుద్ధం

ఉపాధ్యాయులు

1. ఫాసిస్టు వ్యతిరేక ప్రచార పద్ధతులు కామ్రేడ్స్ పెండ్యాల వెంకటేశ్వరరావు, మైలవరపు రామారావు
2. ప్రథమ చికిత్స డాక్టరు ఏ. వి. సూర్యనారాయణగారు, L. M. P.
3. విమాన దాడిరక్షణ కామ్రేడ్ జోస్యుభట్ల సత్యనారాయణ.
4. వలంటీరు శిక్షణ కామ్రేడ్ పేటేటి వెంకటరత్నం
5. రాజకీయ భూగోళం కామ్రేడ్ గోపాలస్వామి B. A., B. E D.
6. జాతీయోద్యమం ప్రస్తుత రాజకీయాలు కామ్రేడ్ కంభంపాటి సత్యనారాయణ, M. A. B. L.
7. ఫాసిజం, సోవియటు యూనియన్ కామ్రేడ్ యమ్. వెంకటాచారి, యమ్. ఎ.
8. చైనా స్వాతంత్ర్య పోరాటం, కామ్రేడ్ S. A. K. ప్రసాదు M. A.

ప్రత్యేక శిక్షణ

శిబిరానికి వచ్చిన యువకులను 4 గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకి ఒక్కొక విషయం చొప్పున ఈ క్రింది 3 విషయాలలో ప్రత్యేకశిక్షణ ఇవ్వబడింది.

1. ఫాసిస్టువ్యతిరేక ప్రచారక పద్ధతులు 18 మందికి.
2. ప్రథమచికిత్స 11 మందికి.
3. ఉపన్యాసకులను తయారు చేయుట 8 మందికి.
4. వలంటీరు శిక్షణ, తిరిగి వలంటీర్లను తయారుచేయుటకు 10 మందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వబడింది.

విమానదాడి రక్షణను జనరల్ విషయంగా అందరికీ చెప్పబడింది. ప్రత్యేక విషయంగా పరిగణింపబడలేదు.

ఆత్మవిమర్శన

శిబిర ప్రారంభంలోనే విద్యార్థులందరినీ 4 గ్రూపులుగా విభజించి, శిబిరశిక్షణ గురించి కామ్రేడ్స్ ప్రవర్తనలలో లోటుపాట్లను చర్చించి ఎప్పటికప్పుడు సూచనలను ఇచ్చుటకై ఏర్పాటు చేయబడింది. ఈ 4 గ్రూపులు అవసరం కలిగినప్పుడు కలుసుకుని సూచనలు ఇస్తూండేవి.

4 గ్రూపులకు నలుగురు సెక్రటరీలు ఎన్నుకోబడ్డారు. విద్యార్థుల ప్రవర్తనను గమనిస్తూ సెక్రటరీలు బాధ్యతగా ఉండి డిసిప్లిన్ పాటించారు. ఈ పద్ధతి శిబిరంలోని లోటుపాట్లను వెంటవెంటనే సర్దుకొని పనిచేయుటకు సహాయపడింది. ముఖ్యవిషయాలు చర్చించుటకు గ్రూపు సెక్రటరీలు, ఆర్గనైజరు, ఉపాధ్యాయులు సమావేశమై నిర్ణయాలు చేస్తూ ఉండేవారు.

ప్రచారం

1 సభలు

శిబిర ప్రారంభం రోజున, ఈ నెల 3 వ తేదీ (కయ్యూరు దే) 6 వ తేదీ (జాతీయ వాంఛాదినం) 9 వ తేదీ (జాతీయ నాయకుల అరెస్టులను ఖండిస్తూ) శిబిర ముగింపు రోజున ఊరేగింపులు, బహిరంగ సభలు జరుపబడినవి. పెదపాడు లోనేగాక ప్రక్క గ్రామాల్లో గూడా జరిగినయి సభలలో విద్యార్థులు గూడా ఉపన్యసించేవారు. ప్రతి సభలో ఎవరు ఏయే విషయాలను గురించి ఎంతసేపు మాట్లాడవలసినది ముందుగా నిర్ణయింపబడుట వల్ల మంచి ఫలితాలు కల్గినవి.

2 బుర్రకథలు

పెదపాడులో 4 సార్లు, నాయుడిగూడెంలో ఒకసారి ప్రజాయుద్ధం అను బుర్రకథను పెండ్యాలవెంకటేశ్వరరావు, మైలవరపు రామారావు, చిలుకూరి సుబ్బారావుగార్లు చెప్పారు. బుర్రకథ నేర్చుకొనే ఇతర విద్యార్థులు తోడ్పడేవారు. రెండు గ్రామాలలోనూ బుర్రకథలకు స్త్రీపురుషులు విరివిగా హాజరయ్యారు.

3 విచిత్ర వేషాలు

సన్యాసులయాత్ర సింగి, డాక్టరు, గొల్లసుద్దుల వేషాలు వేసుకొని గ్రామంలో ఫాసిస్టు వ్యతిరేక ప్రచారపద్ధతిని ప్రదర్శించారు. ఈ వేషాలద్వారా ప్రస్తుత రాజకీయ విషయాలను గురించి గూడా ప్రచారం ఆకర్షవంతంగా చేయబడింది.

4 టామ్ టామ్ వేయుట

మీటింగులు జరుగునని బుర్రకథలు చెప్పబడునని, విద్యార్థులే డప్పుకొట్టుచూ ఆకర్షవంతంగా గ్రామంలో టామ్ టామ్ వేసేవారు.

లోపాలు

కొవ్వూరు, చింతలపూడి తాలూకాల నుంచి గూడా విద్యార్థులు కొంతమంది వచ్చి యున్న యెడల అన్ని తాలూకాలకు శిక్షణపొందిన కామ్రేడ్స్ తయారయేవారు, ఇది జరుగలేదు. విద్యార్థులందరికీ దాదాపు ఒకటే స్టాండర్డు లేకపోవుటవల్ల శిక్షణ విషయంలో కొన్ని కష్టాలు కల్గినవి. బోధించవలసిన విషయాలు చాలా ఉన్నాయి. కాని 20 రోజులలో ఇవి అన్ని సరిగాచెప్పి అన్నివిషయాలను గురించి నోట్సు ఇవ్వడం కష్టమయింది. ఉదాహరణకు రెడ్ఆర్మీ, సోవియట్ విదేశాల రాజకీయాలు, చైనా గోరిల్లా యుద్ధమును గురించి చెప్పుటకు చివరికి టైమ్ సరిపోదు. అప్పటికి రోజుకు 11 గంటల పని చేసినందుకు విద్యార్థుల నందరిని అభినందిస్తున్నాను.

శిబిరం ముగింపురోజుల్లో, మా జిల్లాలో నిర్బంధవిధానంవల్ల ఏర్పడిన అశాంతిని అరాజకాన్ని ఎదుర్కొని, ప్రజాఐక్యతను నిర్మించుటకు ఉత్సాహవంతులై అందరు విద్యార్థులూ శిబిరం ముగిసిన రోజునే ఆచరణ రంగంలోకి ప్రవేశించారు.

జమా ఖర్చులు

జమ	రూ అ పై
విరాళములు	452-3-6
ప్రవేశ రుసుములు	46-0-0
మొత్తం	498-3-6

ఖర్చులు

ప్రయాణములు	54-8-6
భోజనములు	292-8-6
స్టేషనరీ	20-15-6
టెలిగ్రాములు	1-11-0
సాదరు	9-7-3
సామాన్లు	0-13-0
మైలవరపు రామారావుకు	4-0-0
పత్రికలు	3-12-0
తపాలా	4-0-0
జీతాలు	41-2-3
ప్రింటింగు	2-10-0
చిల్లర	62-11-6
మొత్తం	498-3-6

గారపాటి సత్యనారాయణ,
ఆర్గనైజరు.

నెల్లూరుజిల్లా యువజన మహాసభ

5 వ జిల్లా యువజన మహాసభ సెప్టెంబరు నెల 6 వ తేదీ నాయుడుపేటలో జరుగును. మహాసభకు కె. కృష్ణరావు, పుచ్చలపల్లి సుందరయ్య, పార్వతీకుమారమంగళం, ఎ. గంగాధరరావుగార్లను ఉపన్యాసకులుగా ఆహ్వానించాము. సభకు అందరు తోడ్పడి జయప్రదంగావింప కోరుచున్నాను. వివరాలుముందు

ఏ. సుందరరాజన్,
ఆర్గనైజరు.

ఈనెల 5 వ తేది కృష్ణాజిల్లారైతుసంఘ కార్యనిర్వాహకవర్గం కామ్రేడ్ ముక్కామల నాగభూషణంగారి అధ్యక్షతక్రింద సమావేశమయి చేసిన తీర్మానాలు.

1. 1942 సం॥ అక్టోబరునెలలో 30 మంది విద్యార్థులతో కూడిన ఒక రైతాంగ విద్యాలయాన్ని గన్నవరం సెంటరులో ఏర్పాటు చేయుటకు తీర్మానించడమైనది.

2. ఆహార అధికోత్పత్తి వాదాన్ని జయప్రదంగా సాగించాలి.

3. మన పవిత్ర భారతదేశంమీద జపానుదాడియొక్క భయం నానాటికీ హెచ్చగుతున్నది. అట్టి ఫాసిస్టు దురాక్రమణను ఎదిరించి పోరాడుటకు, అశాంతిని అరాజకాన్ని నిరోధించుటకు వలంటీరుదళాలు, ప్రజారక్షణ సంఘాలను ఏర్పరచవలసియున్నది. రైతు యువకులందరూ ఈ సంఘములలో విరివిగా చేరవలెనని ఈసభవారు కోరుతున్నారు.

4. మునగాల పరగణాలకు, జిల్లా రైతు సంఘం తరపున తటవర్తి వెంకటేశ్వరరావు గారిని ఆర్గనైజరుగా నియమించడమైనది.

5. "కె" అనే గ్రామంవద్ద నిర్మింపబడుతున్న విమానాశ్రయం వద్ద పని చేయుచున్న రైతులమీద ప్రభుత్వంవారు కేసులు పెట్టుచున్నారు. కేసులు పెట్టబడినవారిలో బండ్లు లేనివారూ, బండ్లు కట్టినవారూ ఉన్నారు. అక్కడి చుట్టుపట్ల గ్రామముల వారందరూ ఇప్పటికి షుమారు 1½ మాసములనుంచి విమానాశ్రయ నిర్మాణంలో తోడ్పడుచున్నారు. ప్రస్తుత యుద్ధపరిస్థితులలో ప్రభుత్వం రైతులోకం పరస్పర విశ్వాసం కలిగిఉండాలి. కాని ఈకేసులవల్ల రైతులలో అవిశ్వాసంఎక్కువగుతున్నది. కనుక ప్రభుత్వం వెంటనే ఈ కేసులను ఉపసంహరించుకొనవలసినదిగా జిల్లా కలెక్టరుగారిని ఈసభవారు కోరుతున్నారు.

6. మంగళాపురంలో క్రిందటినెల 20 వ తేదీన జరిగిన పోలీసు దౌర్జన్యాలను ఈ సభవారు తీవ్రంగా ఖండిస్తున్నారు.

జిల్లారైతుసంఘ కార్యదర్శియగు కొల్లి సీతారామయ్యగారిని, జిల్లా వ్యవసాయ కూలీసంఘ కార్యదర్శియగు గుంటూరు బాపనయ్యగారిని, కమ్యూనిస్టు నాయకులైన చండ్ర రాజేశ్వరరావుగారిని బండబూతులు తిట్టి చేతులు విరగదీసి కొట్టటమేగాక స్త్రీలను సహితం తిట్టి కొట్టారు. ఇట్టి చర్యలకు బాధ్యులైన చల్లపల్లి ఎస్టేటువారిని ఈ సభవారు తీవ్రంగా ఖండిస్తూ దౌర్జన్యాలు జరిపిన పోలీసువారిమీద తగుచర్యలను తీసుకొని, ముత్రాసుకూలీలకు న్యాయమును కల్గించవలెనని ఈసభవారు ప్రభుత్వాన్ని కోరుచున్నారు.

జమీందారీ చెరువుల సమస్య

రెండు మూడు సంవత్సరాలనుండి కృష్ణా జిల్లా మెట్టతాలూకాలలోని జమీందారీ ఏరియాలలో ఉన్న చెరువులను వర్జీనియా పొగాకు పండించుటకు జమీందారులు కవుళ్ళకు యిస్తున్నారు. దీనివల్ల అక్కడి రైతులకు చాలా నష్టం కలుగుతున్నది. వరికోతలు పూర్తికాకమునుపే, చెరువులలోనీరు వెళ్ళగొట్టి కవులుదార్లు దున్ని పొగాకు వేయుటవల్ల, షనమీద వున్న వరిపైరు నీరుపడి చెడిపోతున్నది. గొడ్లమేతకై చల్లుకున్న పిల్లపిసర మొదలైనవాటికి తరువాత నీరు లేకపోతున్నది.
2. దున్నుటవల్ల చెరువు మెరక వేస్తున్నది.
3. గొడ్లకు మనుష్యులకు నీరులేక వేసవి కాలంలో ఎక్కువ యిబ్బంది కలుగుతున్నది.
4. చెరువు బెట్టతీసి, సమృద్ధిగా వర్షాలు పడితేనే తప్ప, చెరువులో నీరుపడదు. అందువల్ల మళ్ళీ వచ్చేనాట్లకు, సాగుకు సకాలంలో నీరు చాలినంత ఉండదు.



పై కష్టాలనుగురించి గ్రామప్రజలు జమీందార్లకు, ప్రభుత్వానికి తెలియజేసినా, చెరువులను పొగాకు సేద్యానికి ఇచ్చుట మానలేదు. ఈ సంవత్సరంగూడా కవులుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. పొగాకు ఆహార పదార్థం కాదు. పైగా ఆహారపదార్థ ఉత్పత్తికి ఈ పొగాకు కవుళ్ళవల్ల దెబ్బ తగులుతున్నది. ఆహారపదార్థ ఉత్పత్తిని ఎక్కువ చేయ పూనుకున్న ప్రభుత్వం వెంటనే ఈపొగాకు సేద్యాన్ని మాన్పించాలి.

వరదలవల్ల నష్టం

ఈ సంవత్సరం కృష్ణానదివరదలు 3 సార్లు వచ్చినవి. రెండు జులై నెలలోనూ మూడవది ఈనెల ప్రారంభంలో. వీటివల్ల రైతులకు చాలా నష్టంకలిగింది. పశువులు మేయుటకు సిద్ధంగా ఉన్న కొన్నివేల ఎకరాలు పచ్చిగడ్డిబీళ్ళు నష్టమైనవి. గుంటూరు కృష్ణాజిల్లాలలోని మెట్టపైర్లకుగూడా చాలానష్టం కలిగింది. ఇదిగాక తొలకరిలో వర్షములు లేకపోవుటవల్ల మాగాణి భూములు ఇంక పూర్తిగా సాగుకులేదు. కనుక వెంటనే టెంపరరీ తూములను ఇప్పించి ప్రభుత్వం సాగుకు తోడ్పడాలి. లేకపోతే ఆహారపదార్థ అధికోత్పత్తి ఎలా అవుతుంది?

వెనిగళ్ళ సత్యనారాయణ,
ఆ॥ రా॥ రైతుసంఘసభ్యుడు, దోనేపూడి.

తలమంచి

ఈ నెల 10 వ తేదీన గ్రామరైతు సంఘం యాజమాన్యాన నరసింహంగారు బుర్రకథల ద్వారా ఫాసిస్టు వ్యతిరేక పోరాటాన్ని గురించి చెప్పారు. సభకు 500 మంది హాజరైయ్యారు. కాంగ్రెసు నాయకులను వెంటనే విడుదల చేయాలనీ, సంప్రతింపులు ప్రారంభించి జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించాలనీ తీర్మానంచేశారు.

డోకిపర్రు

గుడివాడతాలూకా దోకిపర్రు గ్రామంలోని వ్యవసాయకూలీసంఘం ఆధ్వర్యాన కూలీలు ప్రభుత్వానికి అర్జీపెట్టి సుమారు 30 ఎకరాల బంజరును సాగుచేస్తున్నారు. చండ్రు వెంకయ్యగారు అక్కడికి వచ్చి ఆ బంజరును ప్రభుత్వంవారు అమ్మదలచినారనీ, సాగుచేస్తే పంటగూడా దక్కదనీ, సాగుచేసే వారంతా మనిషికి 1 రూపాయి యిస్తే, వేలాన్ని ఆపు చేయిస్తాననీ ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారాన్ని ఎంతమాత్రం నమ్మవద్దనీ, అది శుద్ధ అబద్ధమనీ ఒక విలేఖరి హెచ్చరిస్తున్నాడు.

గుడివాడ తాలూకా

గుడివాడ తాలూకా వ్యవసాయకూలీసంఘ ఆర్గనైజరు అగు తామ్మారి మంగపతిరావుగారు వెన్ననపూడి, కుదరవల్లి, మోటూరు, కొర్నిపాడు, జొవ్వనపూడి, దొండపాడు గ్రామాలలో సమిష్టి వ్యవసాయ క్షేత్రసంఘాలను ఏర్పాటు చేశారు. ఈ సంఘాల ఉద్దేశ్యం ప్రతి గ్రామంలోని బంజరు యావత్తు కూలివాండ్రు అంతా కలసి సాగుచేయుటయే. ప్రతి కూలివాండ్రకు కమిటీ ఏర్పాటు చేయబడింది. ఇతర గ్రామాలలోగూడా ఇలాంటి ఏర్పాట్లు చేయుటకు కృషి జరుగుతున్నది.

లోగడ, దిన వార పత్రికలలో, బందరు తాలూకా మల్లోలు దగ్గర 1500 యెకరాలు సాగుచేయవలసిన బంజరు ఉన్నదని, సాగుకు ఇస్తారనీ ప్రకటింపబడింది. ఆర్గనైజరుగారు అక్కడికి వెళ్ళి విచారింపగా తహసీల్దారు రెవిన్యూయినస్పెక్టరుగార్లు ఆ భూమికి నీటిసౌకర్యములు లేవనీ, రు 15,000 ఖర్చుపెట్టి అలాంటి సౌకర్యం చేస్తున్నామని చెప్పారు. అంతేగాని బంజర్లు క్లాసిఫికేషన్‌లోకి రాలేదు. అందువల్ల కూలీలెవరూ మల్లోలికి మూటా - ముల్లెగట్టి బయలుదేరవద్దని మంగపతిరావుగారు హెచ్చరిస్తున్నారు.

మంగళాపురం కూలీలకు సానుభూతి తెలుపుచూ, జమీందారు వైఖరిని ఖండిస్తూ ప్రభుత్వం కూలీలకు న్యాయం కలిగించవలెనని కోరుతూ వ్యవసాయ కూలీసంఘాలు కొర్నిపాడు, దావులపాడు, పాములపాడు, వెంట్రప్రగడ, వానపాముల, కుదరవల్లి, వెన్ననపూడి, చాటపల్లి, చినపాలపర్రు, మోటూరులలో తీర్మానాలు చేయబడినవి.

అధికధరలు తగ్గాలని, కోఆపరేటివ్ స్టోర్సులను ఏర్పాటుచేయాలనిగుడివాడతాలూకాలోని 20 గ్రామాలనుంచి వ్యవసాయ కూలీ సంఘాలద్వారా ప్రభుత్వానికి అర్జీలు పంపబడినాయి.

మునగాల

ది 15-8-42 వ తేదీన మునగాల జమీన్ రైతుసంఘ కార్యనిర్వాహకవర్గం రేపాల గ్రామంలో శ్రీ కుసుల రామయ్యగారి ఇంట్లో సమావేశమై ఈ క్రిందితీర్మానములు చేశారు.

1. మా కోర్కెపై మునగాల ప్రాంతానికి కృష్ణాజిల్లా రైతుసంఘంవారు నియమించిన ఆర్గనైజరుగారిని అంగీకరించడమైనది.

2. సెప్టెంబరు చివరివారంలో రైతుయాత్ర జరుపుటకున్నూ, సెప్టెంబరు 15 వ తేదీవరకు అన్నిగ్రామాలనుండి యిన్‌ఫర్‌మేషన్ రికార్డును తయారుచేయుటకున్నూ అన్నిగ్రామాల్లో ప్రచారం చేయుటకున్నూ ఈ క్రిందివిధంగా పనిని విభజించడమైనది.

మునగాల ఫిర్కా

1. తొగూడెం, గణపవరం, ముకుందాపురం నల్లపాటి వెంకటనరసయ్యగారు.
2. తాడువాయి, నేలమర్రి, వెంకట్రామాపురం, మాధవరం - యంగలి పాపయ్యగారు.
3. నడిగూడెం, బృందావనపురం, శ్రీ రంగాపురం చాకిరాల - జూలూరి వెంకటరామనరసయ్యగారు.
4. రామాపురం, రత్నవరం, తెల్లబల్లి, యల్లాస్‌గానిపేట - కృష్ణసాగరం అనయ్యగారు.
5. నారాయణగూడెం, కలువకోవ, జగన్నాధపురం, వేణుగోపాలపురం - గోపిరెడ్డి వీరయ్యగారు.
6. కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, కొమరబండ, శింగవరం - పోటు సత్యనారాయణగారు.
7. రేపాల, నరసింహులగూడెం, సీతానగరం, రామసముద్రం - చిట్టెల గోపిరెడ్డిగారు
8. కరివిరాల, సిరిపురం, రామచంద్రపురం నారాయణపురం, కేశవాపురం - వెలపటి రామకోటయ్యగారు.
9. ఆకుపాముల, కోదండ రామాపురం, నరసింహాపురం- షేక్‌లూషామియాసాహెబుగారు.

3. రైతుసంఘ యాజమాన్యాన ఫాసిస్టు వ్యతిరేకప్రచారంగూడ చేయుటకు తీర్మానించడమైనది.

4. జమాఖర్చులు :
1-6-42 నుండి 15-8-42 వరకు జమ రు 19-4-0.
ఖర్చులు రు 20-6-0 పోను బాకీ 10-2-0

బ్రాహ్మణకోడూరు

బ్రాహ్మణ కోడూరు గ్రామ ప్రథమ వ్యవసాయ కూలీ మహాసభ 10-8-42 న జరిగింది. కామ్రేడ్ మాదల సీతారామయ్యగారు సభను ప్రారంభించిరి. కామ్రేడ్ పి. మల్లిఖార్జునశర్మగారు అధ్యక్షత వహించిరి. వ్యవసాయ కూలీల కనీసపు హక్కులను గురించి వాటినిగురించి శాసన రూపేణా ప్రభుత్వం అమలుజరపాలని ఆహారపదార్థాలు చవుకగా అమ్ముటకు డిపోలు ఏర్పాటుచేయవలెనని కంట్రోల్‌ధరలకు అమ్మని వర్తకులను శిక్షించాలని.

కయ్యూరి ఉరిశిక్షలు రద్దుకావాలని, మంగళాపురం జమీన్‌దారుని చర్యలను నిరసిస్తూ తీర్మానములు చేయబడెను. కాంగ్రెసు నాయకులను విడుదల చేయాలని, జాతీయ ప్రభుత్వమును ఏర్పాటుచేసి ఫాసిస్టు వ్యతిరేక పోరాటాన్ని బలపరచాలనిగూడా తీర్మానించబడెను. సంఘమునకు కామ్రేడ్ పిల్లి శేషయ్యగారిని అధ్యక్షులుగానూ, దున్నా ఆశీర్వాదంగారిని కార్యదర్శిగాను ఎన్నుకొనిరి. సభానంతరం ప్రజాయుద్ధం బుర్రకథ చెప్పబడెను.

కొవ్వూరు

కొవ్వూరు తాలూకా రైతుసంఘ కార్యవర్గ సమావేశం తాలూకాధ్యక్షులైన నూకలపాటి వెంకటరమణారెడ్డిగారి అధ్యక్షతను 9-8-42 న జరిగెను. ఈ క్రిందితీర్మానములు చేయబడెను.

నిర్బంధవిధానము ననుసరించినందుకు ప్రభుత్వమును ఖండిస్తూ, కాంగ్రెసు నాయకులను వెంటనే విడుదల చేయమనియు; కయ్యూరు ఉరిశిక్షలను రద్దుగావించవలసినదని చల్లపల్లి జమీందారుగారి వైఖరిని ఖండిస్తూ ముత్రాసులకు న్యాయము జరుగవలెనని ప్రభుత్వమును కోరుతూ; మిగిలిన ఫాసిస్టువ్యతిరేక రాజకీయ ఖైదీలనుగూడా విడుదల చేయవలెననియూ, తీర్మానాలు చేయబడెను. అధికలాభాల వ్యాపారాన్ని అరికట్టి, సామాన్య జీవితావసరములు అందుబాటులో ఉండునట్లు ప్రభుత్వం సహకారసంఘాలను ఏర్పాటుచేయవలెనని తీర్మానించారు.

కొవ్వూరు తాలూకా రైతుసంఘము తరపున ఇరిగేషన్ అడ్వైజరీ బోర్డులో తగిన ప్రాతినిధ్యం ఇవ్వవలెనని జిల్లాకలెక్టరుగారిని కోరుటకు సంప్రతింపులు చేయుటకు ప్రధాన కార్యదర్శియగు ఉదయగిరి వెంకటశేషయ్యగారిని నియమించడమైనది.

కార్మిక సమస్యలు

30-7-42 వ తేదీన ఏలూరు మ్యునిసిపల్ వర్కర్సు యూనియన్ వర్కింగుకమిటీవారు సమావేశమై, బెజవాడ మ్యునిసిపల్‌వర్కర్సు తమ న్యాయమైనట్టి కనీసపు కోర్కెలు నెరవేర్చుకొనేటందుకై గత్యంతరం లేక సమ్మె నోటీసు యిచ్చుట సమంజసమైనదే యనియూ, సమ్మె రాకపూర్వమే మ్యునిసిపల్ అధికారులకు రాష్ట్రప్రభుత్వమూ, కలుగజేసికొని పనివారలకు తృప్తికరంగా వుండేలాగున పరిష్కారంచేసికోవాలనియూ తీర్మానిస్తూ, సమ్మె సాగించవలసిన పరిస్థితులే ఏర్పడినపుడు తమ సంఘం తరఫున 15 రూపాయలను విరాళంగా యిచ్చునటుల నిర్ణయించారు.

• • •

31-7-42 వ తేదీన ఏలూరులో క్వయినా చుట్టల అన్ని కంపెనీల పనివారలు సమావేశమైరి. ధరలు విపరీతంగా పెరిగిపోవుటవల్ల జీవితం గడవటం దుర్భరంగా వున్నదనియూ, వెయ్యి క్వయినాచుట్టలకు పదిఅణాల రేటు చొప్పున, అదే పనికి రింగువేసిన చుట్టలకు 0-11-0 చొప్పున ఇప్పించవలసినదనీ, ఆయా కంపెనీల యజమానులను అడుగుటకు 5 గురను రాయబార కమిటీగా ఎన్నుకున్నారు. సంఘాన్ని ఏర్పరచడానికి గూడ తీర్మానించుకున్నారు.

• • •

కొన్ని మాసాలనుంచి, జపానురాక్షసులు బాంబులు వేసినతరువాత, కాకినాడలో వుండే జనాభా తగ్గింది. దానికి ఫలితంగా రిక్షాబండ్లు లాగే పనివారల రాబడి చాలా పడిపోయింది. కాని బండ్లు అద్దెకు యిచ్చే యజమానులు తమకు రావలసిన అద్దెలను పెంచేశారు. రిక్షా కూలీలు తాము అంత అద్దె యిచ్చుకోలేమని బ్రతిమలాడినా యజమానులు లెక్కజేయలేదు. 2-8-42 తేదీన నగరప్రజలకు తమ కష్టాల్ని తెలియజేసుకునే నిమిత్తం రిక్షాలను వరుసగా వుంచుకొని శాంతియుతంగా బ్రహ్మాండమైన వూరేగింపును జరుపుకున్నారు. 3-8-42 న జిల్లా కలెక్టరుగారు కూలీల రాయబారులు చెప్పినదంతా విని కూలీల కష్టాల్ని గురించి దరియాప్తుచేయుటకుగాను పోలీసు సబ్‌యిన స్పెక్టరును నియమించారు. సంఘ సెక్రటరీ, ప్రజలచే వత్తిడి చేయించి రిక్షాబళ్ళ యజమానులు పనివారల కోర్కెలను నెరవేర్చుటకుగాను చేయవలసిన కృషి అంతా చేస్తున్నారు

• • •

గడిచిన మాసం 20 వ తేదీననే బందరు మ్యునిసిపల్ పనివారలు - యానాదులు, రెల్లీలు - కలిసి సంఘాన్ని స్థాపించుకొని ఆకుల సుబ్బారావుగారిని జనరల్ సెక్రటరీగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రాష్ట్రమ్యునిసిపల్ పనివారల సంఘానికి అనుబంధింపబడింది. సంఘం చురుకుగా పనిచేస్తూ పనివారల హక్కుల్ని కాపాడుతూవుంది. "మ్యునిసిపల్ దొడ్డి వూడిచే ఒక స్త్రీని ఏవోకారణాలు పెట్టి 1 నెల సస్పెండు చేస్తే రెల్లీలు, యానాదులు ఐకమత్యంతో వుండడంవల్ల ఆ అన్యాయపు ఆర్డర్ని రద్దుచేసుకున్నారు. అల్లాగే ఒక కంట్రాక్టు బండివానినిగూడ మొదట పనినుంచి తొలగించి, తర్వాత సంఘబలంవల్ల అధికారులు తొలగినారు. మునిసిపల్ అధికారులు నాల్గునెలలనుంచి యుద్ధ అలవెన్సులు పనివారల కిచ్చుటలేదు. పనివారలు వత్తిడితెచ్చుటవల్ల అంతా యిస్తామని చెప్పిగూడ 4-8-42 వ జీతాలు యిస్తూ ఒకనెల యుద్ధ అలవెన్సు యివ్వబోయినారు. పనివారలు పూర్తిగా జీతాలు తీసికొనకుండ వుండడంవల్ల విధిలేక జరిగిన మూడునెలలకుగూడ ఆయాతారీఖుల నాడే ముట్టినట్లు వ్రాసుకుని వేలుముద్రలు వేయించుకుని జీతాలు, యుద్ధ అలవెన్సులు యిచ్చివేసినారు. అని బందరు మునిసిపల్ వర్కర్సు యూనియన్ ఆర్గనైజింగు సెక్రటరీ బి. రామయ్యగారు వ్రాస్తున్నారు.

• • •

మద్రాసు గవర్నరుయొక్క సలహాసభ్యులు హూడ్‌గారు రాజమండ్రి కాగితాలమిల్లు తనిఖీకై 8 వ తేదీన రాజమండ్రికి వచ్చినపుడు మిల్లు పనివాండ్ల తరఫున కామ్రేడ్సు దుంగల అప్పలస్వామి, బి. యస్. బాలాజీదాస్, శ్రీయుతులు అరవ ఆదినారాయణమూర్తి, దేవత రామమోహన్ మొదలగువారలు రాయబారం వెళ్ళి ప్రభుత్వ యాజమాన్యాన మిల్లును నడిపించి కాగితపు కరువును తీర్చుటేగాక, కూలీలకు జీవనాధారం చూపవలసిందనికోరారు. ప్రభుత్వ ప్రతినిధి పరిస్థితులు తెలుసుకుని సమాలోచన చేస్తానని హామీ యిచ్చారు.

• • •

అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ఆదేశానుసారం 9-8-42 తేదీన యం. యస్. యం. రైల్వేపనివారల సంఘం గుంటకల్ బ్రాంచి యాజమాన్యాన, యుద్ధఅలవెన్సు దినోత్సవ సందర్భాన లోకోషెడ్ ఆవరణ బయట గొప్ప బహిరంగసభ కామ్రేడ్ గోవిందులుగారి అధ్యక్షతను జరిగింది.

కామ్రేడ్ మజీద్, సీతారాంగార్లు యుద్ధఅలవెన్సు కొరకు దేశమంతటా కార్మికులు చేయుచున్న పోరాటాన్ని గురించి వివరించి, ఆందోళన ఇంకా యెక్కువచేసి యజమానులపై వత్తిడి తేవాలని వుపన్యసించారు.

దేశమంతటా జరుగు ఆందోళన ఫలితంగా యజమానులు యిచ్చిన కొద్దిపాటి అలవెన్సు ఏమీ చాలదనియూ, అ॥ భా॥ రైల్వేపనివారల సమ్మేళనమువారు కోరిన ప్రకారం 150 రూ॥ లోపు జీతము తీయువారందరికి 10 రూ॥ చొప్పున అధిక అలవెన్సు జనవరినుండి యివ్వాలని రైల్వేబోర్డును కోరుతూ తీర్మానం ప్యాసుచేయబడింది.

• • •

ఈ నెల 8, 9 తారీఖులలో ఏలూరు మ్యునిసిపల్ వర్కర్సు యూనియన్ ఆఫీసులో రాష్ట్ర మ్యునిసిపల్ పనివారల జనరల్‌కౌన్సిల్ యొక్క మీటింగుజరిగింది. బెజవాడ, తెనాలి, బందరు, గుడివాడ, రాజమండ్రి, కాకినాడ, ఏలూరు సభ్యులు 19 మంది హాజరయ్యారు. రెండురోజుల చర్చలఫలితంగా మొత్తం 33 తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి. అందులో ముఖ్యమైనవి.

1. రాష్ట్ర మెమోరాండంను గురించి అన్ని బ్రాంచి సంఘాలు ఆందోళన చేయాలి. అందుకుగాను ఒకవారం కార్యక్రమం నిర్ణయించడమైనది. 5 రూ. యుద్ధ అలవెన్సుకు ప్రత్యేకంగా సభలు, ఊరేగింపులు మూడురోజులు, యితరకోరికలమీద ఆందోళన 3 రోజులు, ఫాసిస్టు వ్యతిరేక ర్యాలీ 1 రోజు.

2. పై మెమోరాండాన్ని గురించి ప్రభుత్వంతో రాయబారాలు సాగించుటకు 1. వి. వెంకట్రామశాస్త్రిగారు, అడ్వొకేటు, 2. వి. రామమూర్తి, (మద్రాసు ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సెక్రటరీ, 3. టి. వి. సుబ్బారావు, సంఘ ప్రెసిడెంటు, 4. యల్. వి. రత్నం, కార్యదర్శిగార్లను ఒక రాయబార కమిటీగా నిర్ణయించడమైనది.

3. బెజవాడ వర్కర్లు సమ్మె చేసినపుడు అన్ని బ్రాంచిసంఘాలు సహాయం చేయాలనియూ, రాజమండ్రి, ఏలూరు హెల్తుఆఫీసర్ల దుండగాల్ని ఖండిస్తూను, జర్మనీ, జపాను పెనుభూతాల్ని వీరోచితంగా యెదుర్కొంటూ ప్రపంచ ప్రజలకు అమోఘమైన సేవచేస్తున్న సోవియట్ రష్యా, చైనా దేశాల ప్రజల్ని అభినందిస్తూ, తీర్మానాలు చేయబడినవి.

• • •

10-8-42 తేదీన ఏలూరు మ్యునిసిపల్ వర్కర్సు యూనియన్ ద్వితీయ వార్షికోత్సవం జయప్రదంగా జరిగింది.

200 మందికి పైగా పనివారు పురవీధుల్లో తమ కనీసపుకోర్కెల నినాదాలతో వూరేగింపు జరిపారు.

సాయంకాలం హిందూ యువజనసంఘ భవనంలో బెజవాడ రైల్వేవర్కర్సు ఆర్గనైజరుగా నున్న కామ్రేడ్ కె. యల్. నరసింహంగారి అధ్యక్షతను సభ జరిగింది. రాష్ట్రసంఘ అధ్యక్షుడగు కామ్రేడ్ టి. వి. సుబ్బారావుగారు పతాకోత్సవం జరిపారు. ఆంధ్రరాష్ట్ర ప్రెస్ పనివారల యూనియన్ వైస్‌ప్రెసిడెంటుగారగు కామ్రేడ్ బి. అప్పారావుగారు మహాసభను ప్రారంభించారు.

సంఘకార్యదర్శి ఏ. వి. సుబ్బారావుగారు సాంవత్సరిక రిపోర్టు చదివారు.

ఫాసిస్టుప్రతిఘటనకు సిద్ధంగావున్న ఏలూరు మ్యునిసిపల్ వర్కర్లకు 1 రూ. కి 0-4-0 చొప్పున కరువుభత్యం, జీతాల యింక్రిమెంట్లు యివ్వవలసిందని మ్యునిసిపల్ అధికార్లను కోరుతూ ఒక తీర్మానం, జైళ్ళలో యింకా మ్రగ్గుతూవున్న ఫాసిస్టు వ్యతిరేక డిటెన్యూలు రాజకీయ ఖైదీలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని మరొతీర్మానం, యింకా కొన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా ప్యాసుకాబడినవి.

క్రొత్త సంవత్సరానికి అర్జి సత్తెయ్యగార్ని అధ్యక్షులుగాను, ఆ. వెం. సుబ్బారావుగారిని కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

• • •

12-8-42 న గుడివాడ మ్యునిసిపల్ పనివారల సంఘవార్షికోత్సవం మ్యునిసిపల్ చైర్‌మన్ తుమ్మల సీతారామబ్రహ్మంగారి అధ్యక్షతను జరుపబడింది. పనివారల ఆఫీసువద్ద కామ్రేడ్ యల్. వెంకటరత్నంగారు పతాకోత్సవం జరిపారు.

గాంధీచౌకలో సాయంత్రం 4 గంటలకు మహాసభ ప్రారంభమైంది. రంభా వెంకటప్పయ్యగారు ప్రారంభోపన్యాసం చేశారు. సభలో కో. గోపాలకృష్ణయ్య, అ. సీతారామయ్యగార్లుకూడ మాట్లాడారు.

మెమోరాండంను అమలు జరుపనందుకు మ్యునిసిపల్ అధికారుల చర్యను ఖండిస్తూ వెంటనే అమలుజరుపవలసిందనీ, బెజవాడ వర్కర్ల సమ్మెనోటీసును బలపరుస్తూ తీర్మానాలు చేశారు.

• • •

10-8-42 న కామ్రేడ్ శతపథిగారు టెక్కలి తాలూకా డిప్యూటీ మాజిస్ట్రేట్‌గారి చెంతకు నౌపడా కూలీలతరఫున వెళ్ళి ధరలు పెరిగినందువల్ల కూలీల యిక్కట్టులను గూర్చి చెప్పారు.

(7 వ పేజీ తరువాయి)

కష్తానుపాలెం

9-8-42 తేదీన దేవభక్తుని వీరయ్యగారి అధ్యక్షతను గ్రామరైతుసంఘం సమావేశమయింది. 60 మంది పురుషులు 30 మంది స్త్రీలు వచ్చారు.

వరుచూరి రామకోటయ్యగారు ధరల కంట్రోలును గురించి చవుక దుకాణముల అవశ్యకతను గురించి, కూలీరేటు నిర్ణయించాలనీ రైతులు పండించే సరుకులకు కనీసపు ధరలను ప్రభుత్వం నిర్ణయించాలని ఉపన్యసించారు

బ్రిటిష్ ప్రభుత్వం కాంగ్రెసు నాయకులకు సంప్రతింపులకు అవకాశం ఇవ్వకుండా జైళ్ళలో పెట్టినందుకు ఖండిస్తూ నాయకులను వెంటనే విడుదల చేయవలెనని జాతీయప్రభుత్వం ఏర్పడుటకు వెంటనే జాతీయైక్యత అవసరమని తీర్మానించారు.

బెజవాడ తాలూకా

10-8-42 తేదీన కిలారు శివరామకృష్ణయ్యగారి అధ్యక్షతక్రింద తాలూకా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గం సమావేశమయి ఈక్రింది తీర్మానాలు చేసింది.

1. ఆహార అధికోత్పత్తివారం సెప్టెంబరు 15వ తేదీనుంచి జరుపుటకు తీర్మానించబడింది.

2. చల్లపల్లి జమీందారుగారి చర్యలను ఖండిస్తూ ముత్రాసులకు వెంటనే న్యాయం కలుగజేయవలెను. కేసులు నడుపుటకు ముత్రాసులకు సహాయం చేయుటకు ధనం కావలెను. కనుక రైతుసోదరు లందరు ఫండు వసూలుచేసి తాలూకా రైతుసంఘ ఆఫీసుకు పంపవలెను.

3. మంగళాపురంలో ముత్రాసుల మీద ఇతర సోదరులమీద పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవలసినదని నిష్పక్షపాత విచారణచేసి, న్యాయమైన హక్కుదారులైన ముత్రాసు రైతులకు భూములను, పట్టాలతో సహా యిప్పించవలసినదని ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

4. కాంగ్రెసు నాయకులను వెంటనే విడుదలచేసి వారితో సంప్రతింపులు ప్రారంభించి, జాతీయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలెనని, అశాంతిని ఎక్కువ చేస్తున్న నిర్బంధ విధానాన్ని వెంటనే ఆపుచేయవలెనని ప్రభుత్వమును హెచ్చరిస్తూ తీర్మానించడమైనది.

ఖమ్మంమెట్టు

ఖమ్మంమెట్టుపట్టణంలో కొంతభాగంషోకత్ ఓంగు జాగీరుదారు గారిది. ఇందులో ఎక్కువ మంది సాలెజనులు మగ్గం ఒకటికి రు 3-0-0 చొప్పున, ఇవిగాక రంగు అద్దకపు పన్నులు దుకాణపుపన్నులుగూడా వసూలు చేస్తున్నారు. ఈ పన్నులన్నీ అక్రమమని, కొన్ని సంవత్సరముల క్రిందనే చట్టరీత్యా రద్దుచేయబడినవి. కాని వసూలు మానలేదు. వసూళ్ళు జరుపుటకు చట్ట విరుద్ధపు పనులు అనేకం జరుగుతున్నాయి. వసూళ్ళకు సరియైనరసీదులు ఇవ్వరు.

ఈ కష్టములను గురించి సాలీలందరూ జాగీరుదారునికి చెప్పుకొనిరి. ప్రభుత్వ ఆర్థిక శాఖ సెక్రెటరీకి తంతిద్వారా తెలిపిరి కాని జవాబు లేదు. కేవలం ప్రభుత్వ అధికారుల దౌర్జన్యమే ఇది. ఇది వెంటనే అరికట్టనియెడల ప్రజల మన్ననకు జాగీరుదారు గారు దూరమగుదురని వరంగల్ జిల్లా సంఘ (ఆంధ్ర సంఘం) కార్యదర్శి రామనాథం గారు హెచ్చరిస్తున్నారు.

నిర్బంధవిధాన నిరసన సభలు

విశాఖపట్టణం జిల్లా

15-8-42 న విజయనగరంలో విద్యార్థులు వూరేగింపు జరిపారు. సాయంత్రం సభ జరిగింది. 2000 మంది హాజరయ్యారు.

19-8-42 న చిట్టివలస కాంగ్రెసు లేబరు యూనియన్ సాంవత్సరిక సమావేశంలో ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూను, జాతీయ నాయకులను త్వరలో విడుదలచేసి రాయబారాలు సలుపవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూను తీర్మానం గావించారు.

కామ్రేడ్ వై. విజయ కుమార్ అధ్యక్షత వహించాడు.

20-8-42 న భీముని పట్టణంలో కామ్రేడ్ వై. విజయకుమార్ అధ్యక్షతను ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ సభ జరిగింది. కామ్రేడ్ యం. వీరభద్రం వుపన్యసించాడు. 400 మంది హాజరైనారు.

21-8-42 న ప్రభుత్వ నిర్బంధ విధానం పట్ల నిరసన తెలుపుతూ 300 మంది ఇచ్ఛాపురం హైస్కూలు విద్యార్థులు సమ్మె చేసిరి. సమ్మె శాంతంగా జరిగింది. సాయంత్రం కామ్రేడ్ పుల్లెల పట్టాభిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

తూర్పుగోదావరి జిల్లా

12-8-42 తేదీన రాజమండ్రి రామదాస్ కో ఆపరేటివ్ ట్రెయినింగు విద్యార్థులు సమ్మె చేశారు. సాయంత్రం కామ్రేడ్ కె. శ్రీమన్నారాయణం అధ్యక్షతక్రింద సభ జరిగింది.

13-8-42 ఆర్టుకాలేజి విద్యార్థులు సమ్మె చేశారు. బి. యస్. బాలాజీదాస్ అధ్యక్షతను శ్రద్ధానందఘాట్‌లో బహిరంగ సభ జరిగింది.

14-8-42 ట్రెయినింగు స్కూలు, మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు సమ్మె చేశారు.

ఏనుగుల మహల్ గ్రామంలో బహిరంగ సభ జరిగింది.

పశ్చిమగోదావరి జిల్లా

14-8-42 న తోకలపూడిలోను, 16-8-42 తేదీన వీరవాసరంలోను, కామ్రేడ్ మీరా, కొల్లా వెంకటరత్నంగారు వెళ్ళి సభలు జరిపారు.

ఆంధ్ర రాష్ట్ర మ్యునిసిపల్ పనివారల జనరల్ కౌన్సిలు ఏలూరులో ఆగస్టు 8—9 తేదీలలో సమావేశమైనప్పుడు ప్రభుత్వ చర్యలను గర్హిస్తూ తీర్మానించింది.

10-8-42 న ఏలూరు మునిసిపల్ వర్కర్సు ద్వితీయ వార్షికోత్సవ సందర్భంలో జరిగిన మహా సభలోను ఇట్టి తీర్మానాలే గావింపబడినవి.

కృష్ణా జిల్లా

10—8—42 తేదీన కామ్రేడ్ వి. వెంకటసుబ్బయ్య అధ్యక్షతను పెదపారుపాడులో సభజరిగింది.

11—8—42 తేదీన యమ్. వెంకటేశ్వరరావు అధ్యక్షతను గుంటుపల్లిలోను 12—8—42 తేదీన రాయనపాడులోను నిరసన సభలు జరిగినవి. ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించారు.

22—8—42 న బెజవాడ తాలూకా రాయనపాడు గ్రామ యువజన సంఘం, చలసాని కొండయ్య గారి అధ్యక్షతక్రింద సమావేశమై ప్రభుత్వ నిర్బంధచర్యలను నిరసిస్తూ తీర్మానం జేసారు.

కమ్యూనిష్టుపార్టీ మండపేట పట్టణకమిటీ యాజమాన్యాన 16—8—42 తేదీన కామ్రేడ్ పనస రామన్న అధ్యక్షతను సభ జరిగింది. 500 మంది ప్రజలు వచ్చారు.

16—8—42 తేదీన కవుతవరం రైతు, కూలి యువజనసంఘాల యాజమాన్యాన నిరసన సభ జరిగింది. 360 మంది ప్రజలు వచ్చారు.

17—8—42 తేదీన నందిగామ తాలూకా రాఘవాపుర గ్రామ రైతు సంఘ కార్యనిర్వాహక వర్గం నిర్బంధ విధానాన్ని నిరసించింది.

15—8—42 తేదీన కమ్మవారిపాలెంలో బహిరంగ సభ జరిగింది. సాయంత్రం వూరేగింపు కాంగ్రెసు నాయకులను విడుదల జేయాలి. జాతీయ ప్రభుత్వము కావాలని అనే నినాదాలతో జరిగింది.

పల్లిగిరిలో కూడా నిరసన సభ జరిగింది.

17-8-42 న గన్నవరంలో హర్తాల్ జరిగింది. సాయంత్రం బహిరంగ సభ జరిగింది.

కమ్యూనిష్టు పార్టీ బుద్ధవరం గ్రామ కమిటీ యాజమాన్యాన రాత్రి 8 గంటలకు నిరసన సభ జరిగింది.

10—8—42 బొడ్డపాడు గ్రామ రైతు సంఘం నిమ్మగడ్డ పిచ్చయ్యగారి అధ్యక్షతన సమావేశమై నిర్బంధ విధానాన్ని ఖండించుచూ తీర్మానం చేశారు.

11-8-42 బొడ్డపాడులో రైతు, కూలీ, యువజన సంఘాల యాజమాన్యాన వూరేగింపు జరిగింది. 100 మంది పాల్గొన్నారు.

బొడ్డపాడు వ్యవసాయ కూలీ సంఘం కూడా నిర్బంధ విధానాన్ని నిరసించింది.

18-8-42 తేదీన గన్నవరం విద్యార్థిసంఘ యాజమాన్యాన అట్లూరి శ్రీమన్నారాయణగారి అధ్యక్షతక్రింద బహిరంగ సభ జరిగింది. అనేకమంది విద్యార్థులు ఉపన్యాసాలు యిచ్చారు.

12—8—42 న గుడివాడ మునిసిపల్ పనివారల సంఘవార్షికోత్సవ సందర్భంలో జరిగిన సభలో ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని నిరసిస్తూ జాతీయ నాయకులను వెంటనే విడుదల చేసి జాతీయ ప్రభుత్వ నిర్మాణానికి అనుకూల వాతావరణం కల్పింపబడాలని తీర్మానం చేశారు.

18—8—42 న నందిగామ తాలూకా చింతలపాడులో ఊరేగింపు బహిరంగ సభజరిగినవి. చల్లం సీతారామయ్యగారు అధ్యక్షులు 500 ప్రజలుహాజరైరి. కామ్రేడ్ పి. సుందరం వుపన్యాసకులు, కాంగ్రెసు సంస్థపై నిషేధం తొలగాలని, నాయకులను విడుదల చేయాలని తీర్మానించారు.

20-8-42 న గుడివాడ తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గం సమావేశమై యీ విధంగానే తీర్మానించింది.

గుంటూరు జిల్లా:

13—8—42 తేదీన కొప్పరలో కామ్రేడ్ చింతల సూర్యనారాయణ గారి అధ్యక్షతను సభ జరిగింది.

నెల్లూరు జిల్లా

కొండాయపాలెంలో 14వ తేదీన బహిరంగ సభ జరుపబడిన నాయకులను అరెస్టు చేసినందులకు ప్రభుత్వాన్ని ఖండిస్తూ, వెంటనే వారిని విడుదల చేయవలెనని తీర్మానించబడెను. ఎ. సుందర రాజన్, పి. నరసింహం గార్లు మాట్లాడిరి.

జగదేవి పేటలో 15వ తేదీన సభ జరిగెను. పై విధంగానే తీర్మానాలు గావింపబడ్డవి. జి. ఏ. పద్మనాభయ్య మాట్లాడాడు.

మైపాడులో 16వ తేదీన సభ జరిగెను. సభలో డి. వి. రమణయ్య, యింకా యితరులు మాట్లాడారు. పైవిధంగానే తీర్మానాలుజరిగాయి.

కర్నూలు జిల్లా

18—8—42 సాయంత్రం గిద్దలూరులో కమ్యూనిష్టు పార్టీ పట్టణ కమిటీ యాజమాన్యాన నిరసన సభ జరిగింది. 1200 ప్రజలు సభకు వచ్చారు.

నంద్యాల : 18-8-42 తేదీన విద్యార్థులు సమ్మె జేశారు. సాయంత్రం సభలో నిర్బంధ విధానాన్ని నిరసించారు.

17-8-42 కమ్యూనిష్టు పార్టీ, పట్టణకమిటీ యాజమాన్యాన సభ జరిగింది. డి. కే. నగరాజారావు, యం. ఏ., బి. యల్., గారు అధ్యక్షత వహించారు.

గుంతకల్లు : రైల్వే కార్మికుల సభ 14-8-42 తేదీన జరిగింది. కామ్రేడ్ యం. ఎ. రహిం అధ్యక్షత వహించారు. యస్. ఐ. రైల్వే లేబరు యూనియన్ కార్యదర్శి ఆనంద నంబియారు రైల్వే కార్మికుల కష్టాలను గురించి చెప్పి, ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని ఖండించుచూ వుపన్యసించాడు.

కయ్యూరు డే

ప॥ గో॥ జిల్లా

3—8—42 న పెదపాడు, నాయుడుగూడెం, పాతపెదపాడు, రాజుపేట, తోటగూడెం, వసంతవాడ, సత్యవోలు, వడ్డిగూడెం, వీరమ్మకుంట గ్రామాల తరపున కయ్యూరు వురి శిక్షలను రద్దుచేయవలసిందని, తంతి గవర్నరుకు యివ్వబడింది. 1100 మంది సంతకాలతో పిటీషనులు పంపబడ్డవి. బహిరంగ సభలు కొన్నిచోట్ల జరుపబడ్డవి.

తణుకు తాలూకా మల్లేశ్వరం గ్రామ వ్యవసాయకూలీ సంఘ యాజమాన్యాన శ్రీ చల్లా అప్పారావు గారి అధ్యక్షతను జరిగిన సభలో కయ్యూరుఉరిశిక్షలరద్దుచేయాలనికోరబడింది.

8-8-42 న ఏలూరులో సమావేశమైన రాష్ట్ర మునిసిపల్ పనివారల జనరల్ కౌన్సిల్ మీటింగులోను, 10-8-42 న ఏలూరు ము. వ. సంఘ ద్వితీయ వార్షికోత్సవ మహాసభలో ఇట్టి తీర్మానం చేశారు.

14-8-42 న తోకలపూడిలోను, 15-8-42 న చింతలకోటిగర్వులోను సభలు జరుపబడి, ఉరిశిక్ష రద్దుకావింప వలసిందని తీర్మానాలు, సంతకాలతో మహజర్లు తయారు చేయబడినవి. వీరవాసరంలో గూడ యిట్లానే జరిగింది. కామ్రేడ్ మీరా ఇందులో కృషి చేస్తున్నాడు.

కృష్ణా జిల్లా

నందిగామ తాలూకాలో కమ్మవారిపాలెంలో బొ. నర్సయ్యగారి అధ్యక్షతక్రింద జరిగిన సభలోను, రాఘవాపురంలో శా. రాజమౌళి నాయుడుగారి అధ్యక్షత క్రింద జరిగిన సభలోను, గుడివాడ మునిసిపల్ పనివారల వార్షికోత్సవ మహా సభలోను, గుడివాడ తాలూకా వ్యవసాయ కూలీ సంఘ కార్యవర్గ సమావేశములోను, బెజవాడ తాలూకా రాయనపాడులో వి. కొండయ్యగారి అధ్యక్షత క్రింద జరిగిన సభలోను కయ్యూరు వురి శిక్షలు రద్దు కావాలని తీర్మానాలు చేయబడ్డవి.

రాఘవాపురం నుంచి గవర్నరుకు ఈ సందర్భంలో తంతి యివ్వబడింది. ఆ వూరునుంచి, కమ్మవారిపాలెం నుంచి సంతకాలతో మహజర్లు పంపబడ్డవి.

కర్నూలు జిల్లా గిద్దలూరులోను, విశాఖపట్టణం జిల్లా చిట్టివలస కాంగ్రెసు లేబరు యూనియన్ సమావేశంలోను, పల్లగిరిలోను కయ్యూరు డే జరుపబడింది.

(2 వ పేజీ తరువాయి)

పోలీసు నిరంకుశ చర్యలవల్లనూ ఉద్యమం నిప్పంటించుట, దోపిడులు వగైరా అరాచక మార్గాలకు దారితీసింది. దాని పర్యవసానమేమిటంటే వర్తకులు వగైరా అస్థిపాస్తులున్న వారు తమ అస్థి రక్షణకొరకు ప్రభుత్వంవైపు పరుగిడుతున్నారు. అనగా ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా ప్రారంభమయిన ఉద్యమమే ప్రజలలో ఒక భాగాన్ని మరల పోలీసువారి ఒడిలోకి పంపుతోంది. ఉదాహరణకు పాలకొల్లు, భీమవరం వగైరా చోట్లయిలాగే జరిగింది. అనగా ప్రజా ఐక్యత భగ్నమయిందనుట స్పష్టమే గదా!

(6) "ఐతే కమ్యూనిస్టులు ప్రస్తుతం" ఏమిచెయ్యాలంటారు? అని అందరూ ప్రశ్నించుచున్నారు.

భారత దేశ రక్షణ కార్యాలను భగ్నం కావించడం అనగా రైలు పట్టాలు లాగడం, టెలిఫోను, టెలిగ్రామ్ తీగలుత్రెంచడం, స్టేషన్లకు నిప్పంటించడం వగైరా భారత స్వాతంత్ర్యానికి మార్గం కాదని ప్రతి భారతీయుడూ గుర్తించాలి. అవి దేశ రక్షణ కార్యాలను కుంటు పరుస్తాయి: వాటిని కొనసాగించడం జపాన్ దుండగీడుకు తలుపు తెరచడమవుతుంది.

జాతీయైక్యత కొరకు ప్రతిభారతీయుడు కృషిచేయాలసిన సమయమిది. సందేహాలను పారదోలి, ఆత్మవిశ్వాసంతో పనిచేస్తే, ప్రజాఐక్యతను సాధించ గల్గితిరుతాము. జాతీయ ఐక్యతకొరకు, జాతీయ నాయకుల విడుదల కొరకు, దేశరక్షణ కొరకు, జాతీయ ప్రభుత్వం కొరకు ప్రజాఆందోళనే నేడు మన కర్తవ్యం. దీనిని ఏనిరంకుశాధికారులూ అడ్డలేరు. సామ్రాజ్య వాదులను లొంగ దీయగల్గుతాము.

ఇదొకటే నేడు దేశస్వాతంత్ర్యానికి మార్గం. మరే మార్గ మవలంబించినా జపాను దురాక్రమణదారులకు లొంగుబాటుకు దారితీస్తుంది.

ప్రపంచ యుద్ధ సమీక్ష

స్టాలిన్ - చర్చిల్ సమావేశం

మాస్కో నగరంలో స్టాలిన్, చర్చిల్, హారిమన్ వగైరాలు సమావేశమై జయప్రదంగాను, తృప్తికరంగాను సంప్రదింపులు ముగించారు. చాల ప్రాముఖ్యమైన నిర్ణయాలు గావించారు. బ్రిటిషు ప్రభుత్వం యీ విషయమై గావించిన ప్రభుత్వ ప్రకటనలో యిలావుంది.

"హిట్లరు జర్మనీపైన, యూరప్‌లో హిట్లరు అనుయాయుల పైన గావిస్తున్న యుద్ధానికి సంబంధించిన అనేక నిర్ణయాలు గావించబడ్డాయి. ఈ స్వాతంత్ర్య, ధర్మ యుద్ధంలో హిట్లరిజము, అలాంటి యితర నిరంకుశత్వాలు సంపూర్ణంగా నాశనం గావించబడేంత వరకు మా శక్తి సామర్ధ్యాలను బ్రిటన్, అమెరికా, సోవియటు దేశాల కుపయోగించి యుద్ధం సాగించుటకు కృత నిశ్చయు లయ్యాము."

ఈ సమావేశం యొక్క ప్రాముఖ్యతను తెలియపర్చుతూ మాస్కోలో ముఖ్య పత్రికలు సంపాదకీయాలు వ్రాశాయి. ప్రవదా పత్రిక యిలా వ్రాసింది. "బ్రిటన్, అమెరికా, రష్యాల మధ్య వున్న స్నేహ సంబంధాలను మరింత అభివృద్ధి గావించుట యీ సమావేశం చరిత్రాత్మకమైన ప్రాముఖ్యము వహించుతోంది. సంప్రదింపులు చాల సుహృద్భావంగాను, మనస్సులు విప్పుకొని జరుపబడ్డాయి." యుద్ధ నిర్వహణమునకు ప్రాముఖ్యమైన నిర్ణయాలు యీ సంప్రదింపుల ఫలితంగా గైకొనబడ్డాయి. ప్రభుత్వ ప్రకటనలో తెలుపబడ్డట్టుగా హిట్లరిజము, అలాంటి నిరంకుశత్వాలు, పూర్తిగా హతమార్చబడేవరకు, యీ స్వాతంత్ర్య, ధర్మయుద్ధం సాగించడానికే మిత్రరాజ్య ప్రభుత్వాలు మరల నిశ్చయించాయి. సంప్రదింపులు జయప్రదంగా అంతమవడం వల్ల హిట్లరుజర్మనీకి రాజకీయంగా గొప్ప ఓటమి గల్గింది."

"ఇజ్‌వెస్టియా" పత్రిక యిలా వ్రాసింది. "బ్రిటన్, అమెరికా ప్రజలు యింతవరకూ దేన్ని కోరుతున్నారో దాన్నే యీ సమావేశములో నిర్ణయించారు. ఆంగ్లో - సోవియట్ ప్రకటనల ద్వారా వెల్లడి చేయబడ్డ తీర్మానాలు బ్రిటిష్, అమెరికన్, రష్యన్ ప్రజలకు తప్పని సరిగా తృప్తిని గలిగిస్తా యనడంలో సందేహము లేదు. అందరూ కలిసి గావించే యీ పోరాటంలో యీ నిర్ణయాలు చాల ప్రాముఖ్యత వహించుతాయని రష్యన్ ప్రజలు గట్టిగా నమ్ముచున్నారు మిత్రరాజ్యాల సర్వ సంపదలు యీ యుద్ధం కొనసాగించడానికి వుపయోగించబడుతాయని మాస్కో సంప్రదింపులలో తేటతెల్లమైనది. అందరి శత్రువును (హిట్లరును) నాశనం గావించడానికి తమ కప్పగించిన కార్యాన్ని జయప్రదంగా నిర్వహించడానికి (మిత్రరాజ్యాల) ప్రతీ పక్షం పూనుకుంటుందని మాకు సంతృప్తి గల్గింది."

యూరప్‌లో రెండవ రంగం ప్రారంభించవలసినదిగా బ్రిటన్, అమెరికాలలో బ్రహ్మాండమైన ఆందోళన సాగించబడుతోంది. సోవియట్ ప్రజలు, ప్రభుత్వం గూడ యిటీవల రెండవ రంగం యొక్క తక్షణావసరాన్ని గూర్చి తమ పత్రికల ద్వారా వెల్లడి గావించారు. బ్రిటన్, అమెరికన్ ప్రజలు యీ విషయమై గావించే బ్రహ్మాండ ఆందోళన, ప్రదర్శనాల గూర్చి సోవియట్ పత్రికలు మొదటిసారిగా ప్రకటించడంమొదలుపెట్టాయి. అదేగాకుండా జర్మన్, ఫాసిస్టు సైన్యాలు వుత్తర కాకేషన్ రంగములోను, డాన్ ప్రాంతములోను గడించిన విజయాలు సోవియటు సైన్యాల కెంతో అపాయకరంగా పరిగణించుతున్నాయి. ఇటీవల మాస్కో రేడియో చెప్పినట్లు సోవియటు యూనియన్‌కు యిదివర కెన్నడూ లేనంత ప్రమాదం యిప్పుడు సంభవించింది. ఈ పరిస్థితుల్లో యూరప్‌లో రెండవ రంగం ప్రారంభించమని సర్వతోన్ముఖమైన ఆందోళన, మిత్ర రాజ్యాల వైఖరి యెడల తీవ్రఅసమ్మతి, రావడంలో ఆశ్చర్యమేమీలేదు.

కొంత విజయమే

పై పరిస్థితులను మనస్సులో పెట్టుకుని స్టాలిన్-చర్చిల్ సమావేశ ఫలితాలను గమనించితే, రెండవరంగంప్రారంభించాలని ఆందోళన చేస్తున్న బ్రిటిష్, అమెరికన్ ప్రజలకు కొంత జయమే గల్గినదని చెప్పాలి. ఎందుచేతనంటే బ్రిటిష్, అమెరికన్ ప్రభుత్వాలు తమ ప్రజలు రెండవరంగాన్ని ప్రారంభించాలనే కోర్కెను ఆచరణలో పెట్టడానికి, ప్రతి యుద్ధ రంగములోను మిత్రరాజ్యాలన్నీ కలసి సమిష్టిగా యుద్ధాన్నంతటిని యొక నిర్ణీతప్లాను ప్రకారం సాగించడానికి కృషి చేయడానికి అనుకున్నాయి. జనరల్ వేవెల్ అమెరికా వుత్పత్తి, సరఫరా శాఖ ప్రధానోద్యోగి యింకా యితర టెక్నికల్ శాఖోద్యోగులు యీ సంప్రదింపుల్లో హాజరుగావడమే దానికి తార్కాణము

ఒకవైపున సోవియట్, బ్రిటిష్, అమెరికన్ ప్రజలు యీ సమావేశ ఫలితంగా ఆనందిస్తూంటే, మరొకవైపున జర్మన్ ఫాసిస్టుల గుండెలు వగులుతున్నాయి. గోబెల్సు జర్మనీలో గావించే ప్రచారం యీ సంగతే తెల్పుతోంది. చర్చిల్, రూజ్‌వెల్టులు బోల్షివిక్‌లకు లొంగిపోయి యూరపు అంతటా బోల్షివిజము స్థాపించే రష్యా యత్నానికి తోడ్పడుతున్నారనే మామూలు పాట అక్షరాజ్యాల రేడియోలు పాడుచున్నాయి. హిట్లరు జర్మనీ రెండవరంగం అంటే యెంతో భయపడుతోంది. రష్యాలో విజయం సంపాదించడానికి తన తుది సైన్యాలన్నిటినీ ఒడ్డి పోరాడుతోంది. ఫ్రాన్సు, బెల్జియం, హాలెండు, నార్వే దేశాలనుండి ముఖ్య సైన్యాలను తూర్పు రంగానికి మార్చింది. అందుచేత యీ సమయములో రెండవరంగము యూరప్‌లో ప్రారంభించితే స్టాలిన్ చెప్పినట్లు జర్మన్ ఫాసిస్టులు 1942 వ సంవత్సరంలోనే వోడింపబడుతారు. మాస్కో సంప్రదింపుల ఫలితంగా రెండవరంగం ప్రారంభించే ముహూర్తం దగ్గరపడుటచేత హిట్లరుకు ఖంగారు హెచ్చైంది.

ఈ సంప్రదింపుల ఫలితంగా మరొకపర్యాయము సోవియటు యూనియన్ నాయకత్వము క్రింద యేర్పడ్డ ప్రపంచ ప్రజా ఐక్యతకు జయం లభించింది. హిట్లరు సైన్యాలకు మరో రంగాన్ని కల్పించాలని, భారత దేశ స్వాతంత్ర్యాన్ని గుర్తించాలని నిరంతరం ఆందోళన గావిస్తున్న బ్రిటిషు, అమెరికన్ ప్రజలకు యిది గొప్ప విజయము. ఈ సంగతే స్టాలిన్ చర్చిలుకు పంపిన సందేశములో యిలా తెల్పాడు. "ప్రజలందరి విముక్తి కొరకు ప్రపంచ గొప్ప రాజ్యాలైన బ్రిటన్, అమెరికా, రష్యన్ ప్రజల ఐక్యత అభివృద్ధి అవుతోంది. యింకా ముందు గూడా అవుతుంది.

ఈ సంప్రదింపుల్లో చేయబడ్డ నిర్ణయాల ఫలితం వెంటనే రెండవ రంగం ప్రారంభించడంలో ప్రతిబింబించుతుందనే గ్యారంటీ ఎవ్వరూ యివ్వలేరు. అయినప్పటికి ముందు రెండు, మూడు నెలల యుద్ధ పరిణామము మాత్రము తప్పక సోవియటు ప్రజలకు, మిత్ర రాజ్యాల ప్రజలకు అనుకూలంగా మారుతుందని గట్టిగా చెప్పవచ్చును. ఇదే "ప్రవదా, ఇజ్వెస్టియా"ల సంపాదకీయాల అర్థం.

సోవియట్ రంగం

సోవియటు సైన్యాల పరిస్థితి యింకా విషమముగానే వుంది డాన్ నది మలుపులోను, దక్షిణాన క్రాస్నడార్ రంగములోను, గూడ రష్యన్ సైన్యాలకు ప్రమాదం యింకా తగ్గలేదు. స్టాలిన్ గ్రాడ్‌కు క్లెట్సుకాయా వైపు నుండి, కోటిల్నికోవ్ వైపునుండి ప్రమాదం హెచ్చుతూనేవుంది. ఇప్పుడు స్టాలిన్ గ్రాడ్ రంగంలో క్లెట్సుకాయా చుట్టునూ ఆగ్నేయంగాను, డాన్ నదికి తూర్పులో నున్న కోటిల్నికోవ్‌కు ఈశాన్యంగాను చాల ఘోర యుద్ధాలు జరుగుచున్నాయి. క్లెట్స్కయాకు ఆగ్నేయంగా డాన్ నదిని జర్మనులు యొక చోట దాటగలిగారు. డాన్ నదికి ఆ ప్రాంతములో ఒంతెన యొకచోట యేర్పరచ గల్గారు. దీని ద్వారా కొన్ని జర్మను సైన్యాలు, టాంకులు, ఫిరంగులతో తూర్పుతీరంవద్దకు చేరాయి. కాని యింకయితర చోట్ల యెచ్చటా దాటజాలక పోవుటచే ముందు వెళ్ళిన జర్మన్ సైన్యాలు వుత్తర, దక్షిణ పార్శ్వాలనుండి, తూర్పునుండి సోవియటు సైన్యాల దాడులకు గురి అవుతూ ప్రమాద స్థితిలో వున్నాయి. ఇంక మరికొన్ని చోట్ల డాన్ నదిని దాటాలని జర్మను సైన్యాలు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి గాని సోవియటు సైన్యాలు అప్రతిహతంగా పోరాడి, అధిక సంఖ్యాకులుగా వున్నప్పటికి జర్మను సైన్యాలను నిలవెట్టుటకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నాయి.

కొటిల్నికోవ్‌కు ఈశాన్యంగావున్న జర్మను సైన్యాలు కొంచెము పురోగమించుచునే వున్నాయి. సోవియటు రక్షణలను యిచ్చట యొక చోట భేదించగలిగాయి. అయితే యీ జర్మన్ సైన్యాల పురోగమనానికి జర్మనులు అపారముగా నష్ట పోయారని మాస్కో రేడియో ప్రకటించింది.

స్టాలిన్‌గ్రాడ్‌కు క్రిందటి వారం కన్నా ప్రమాదం హెచ్చైనదనే చెప్పవచ్చు. డాన్ నది మలుపులో తూర్పువద్దున వున్న క్లోలిన్ స్కాయా నుండి దక్షిణాన వున్న కలాచ్ వరకూ అంటే దాదాపు స్టాలిన్‌గ్రాడ్‌కు వున్న డాన్ మలుపు అంతా జర్మన్‌సైన్యాలు దాటగల్గితే స్టాలిన్‌గ్రాడ్‌కు ప్రమాదం అనేక రెట్లు హెచ్చుతుంది. కొటిల్నికోవ్ రంగములో వున్న రష్యన్‌సైన్యాలు గూడ ప్రమాదంలో పడుతాయి. కాని సోవియట్ సైన్యాలు స్టాలిన్ గ్రాడ్ పూర్తిగా రక్షించుకునే సన్నాహములోనే వున్నాయి.

ఇక దక్షిణాన సోవియట్ సైన్యాలు క్రాస్నడార్‌కు దక్షిణంగాను, రోస్టావ్, గ్రాజ్నీ రైలు మార్గంలో వున్న మైకోప్‌కు ఆగ్నేయముగాను పోట్లాడుచున్నాయి. క్యూబాన్ నదిని జర్మన్ సైన్యాలు దాటడం వలన క్రాస్నడార్‌ను ఖాళీచేసి నల్లసముద్రతీరం వైపు వెళ్ళవలసివచ్చింది. నల్లసముద్రపురేవు పట్టణాలైన నవోరసిస్కు, ట్యాప్సీకు ప్రమాదం హెచ్చయింది. బాంబర్ల దాడులు యీ పట్టణాలపై హెచ్చుగా బడ్డాయి. నవోరిసిస్కుకు 30 మైళ్ళ దూరములో నవోరిసిస్కుకు వెళ్ళే రైలు మార్గంలో వున్న క్రిమ్‌స్కాయా అనే రైలు జంక్షనునూ, ఆ ప్రాంతంలో వున్న కురీచానీ స్కాయా అనే పట్టణాన్ని వశపర్చుకున్నామని జర్మన్ కదపటి వార్తలు తెలియపర్చుచున్నాయి. కాని దీన్ని మాస్కో రేడియో ధృవపర్చలేదు.

క్యూబాన్ నదిపై దాటుచూ నల్ల సముద్రపు వైపు తోసుకు వస్తున్న జర్మన్ సైన్యాలపై సోవియటు విమానాలు నిరంతరం దాడిచేస్తున్నామని అందుచే హెచ్చుగా సైన్యాలను దాటించజాలక పోతున్నారు. దాటినకొద్ది సైన్యాలుగూడ రష్యను దాడులకు గురి అవుచున్నాయి, అందుచే యీ రంగంలో జర్మను పురోగమనం కొంతవరకు నిలబడిపోయింది.

గ్రాజ్ని నూనె గనులవైపు రోస్టోవ్-గ్రాజ్ని రైలు మార్గాన పోతున్న జర్మను సైన్యాల పురోగమనం సాగుతూనే వుంది. గ్రాజ్ని నూనె గనులకు జర్మను సైన్యాలు 100 మైళ్ళలో వున్నట్లు కడపటి వార్తలు. పై టిగోర్స్క్ రైల్వే జంక్షనుకు ఆగ్నేయంగా పోరాడుతున్న జర్మను సైన్యాలు కాకేషియన్ పర్వతాల దరికి జేరాయి. అచ్చటి రష్యను సైన్యాలు ప్రతి గుట్టా,అడవిని దుర్భేద్యమైన రక్షణగా మార్చుతున్నాయి. అయినప్పటికీ సంఖ్యాబలముతో జర్మన్ సైన్యాలు ముందుకు చొచ్చుకుపోతున్నాయి.

వొరోనెజ్ రంగములో రష్యనుసైన్యాలదే పైచేయి ఒర్మను తిరుగుదాడులు విడవకుండా చేస్తున్నా సోవియటు సైన్యాలు పూర్వం ఆక్రమించుకున్న స్థానాలను సోవియటు సైన్యాలు కాపాడుకుంటూనే వున్నాయి. లెనిన్ గ్రాడు, మాస్కో రంగాలు యధాప్రకారంగానే వున్నాయి. ఓరెల్ రంగంలో జర్మను సైన్యాలు దాడి చేశాయి గాని అది చెప్పుకోదగ్గ దాడిగా మాత్రము లేదు.

మొత్తంమీద రష్యను సైన్యాలకు దక్షిణ రంగాంలో ప్రమాదం హెచ్చుగానే వుంది. దీన్నే మాస్కోరేడియోలో సోవియటు ప్రచార శాఖ ముఖ్యోద్యోగి, సోవియటు కమ్యూనిష్టు నాయకుడైన అలెగ్జాండ్రియోవ్ యిలా చెప్పాడు "గత సంవత్సరం జర్మనులు మాస్కో నగరం వద్దకు వచ్చినపుడు మనం వున్న ప్రమాదాని కంటె హెచ్చు ప్రమాదములో మన దేశం వుందని అందరినీ హెచ్చరించుచున్నాను. శత్రువును నిలిపివేయడానికి దేశ శక్తినంతా సమాయత్త పర్చుచున్నాను."

రష్యన్ సైన్యాలు ప్రమదావస్థలో వున్న మాట నిజమే. గోధుమ, నూనె, బొగ్గు, యినుము వగైరా లభించే అతి విలువగల భూమి యెక్కువగానే శత్రువుకు చిక్కిన మాట వాస్తవమే. కాని శత్రువు ప్రధాన లక్ష్యము నెరవేరలేదు. స్టాలిన్‌గ్రాడ్ రక్షణలు యింకా పడిపోకపోవడం వలన బాకూ నూనెగనులనుండి అష్ట్రిఖాన్‌గుండా ఓల్గానది మీదుగా మధ్య వుత్తర రష్యాలకు పోయే నూనె సప్లయికి హానేమీ గలుగలేదు. బాకూ నూనెగనులు జర్మను చేతుల్లో పడకుండా కనీసం చలికాల మొచ్చేవరకూ జర్మన్ సైన్యాలను నిలబెట్టడానికి కాకేషియన్ పర్వతాలు పెద్ద అడ్డముగా వున్నాయి. ఇంకా ఒరోనెజ్ రంగములోను యితరరంగముల్లోను రష్యన్ సైన్యాలదే పైచెయ్యి అంతేగాక రష్యన్ సైన్యాల ప్రతిఘటన యేమాత్రం సన్నగిల్లలేదు. మాస్కో సంప్రదింపుల ఫలితంగా రష్యన్ సైన్యాలలో అతి వుత్సాహము, పట్టుదల హెచ్చాయి. జర్మన్‌సైన్యాలు అపార నష్టాలపాలైనాయి. జర్మన్‌సైన్యాలు మే 15వ తేదీనుండి ఆగష్టు 15వ తేదీ వరకు ఈక్రింది విధంగా నష్టపడ్డాయి. యుద్ధానికి పనికిరాకుండా పోయిన జర్మన్‌సైనికులు 12,50000 ఇందులో చచ్చిపోయిన వాళ్లు 480,000 టాంకులనష్టం 3390; ఫిరంగుల నష్టం 4000; విమానాలు 4000 ఇంత అపారనష్టాలకు గురిఅయిన జర్మనుసైన్యాలు ఎల్లవుడు యిప్పటి వుధృతముతోనే పోరాడజాలవు.

[1వ పేజీ తరువాయి] నించలేదు. లీగ్‌తీర్మానం ప్రకారం, కాంగ్రెసు ప్రారంభించిన పోరాటం హిందువుల నియంతృత్వంకొరకు, ముస్లిముల స్వయం నిర్ణయహక్కును కాంగ్రెసు ఎల్లప్పుడూ నిరాకరిస్తూనే వచ్చింది. ముస్లింలీగ్ ఇండియా యొక్క సంపూర్ణస్వాతంత్ర్యం కోరుతోంది. కాంగ్రెసు ఇండియా యొక్క అన్ని భాగాలకు స్వాతంత్ర్యం కోరడంలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ముస్లింలీగ్‌కు న్యాయమైన అధికారం యిస్తే ప్రభుత్వానికి లీగ్ సహకారం చేయ సిద్ధంగావుంది. ముస్లిం ప్రజల సార్వజనిక వోటింగు ప్రకారం ముస్లింలకు పాకిస్థాన్ యివ్వబడుతుందని ప్రభుత్వం గ్యారంటీ చెయ్యాలి. అలా గ్యారంటీచేస్తే, ముస్లిం లీగ్ ఏ పార్టీతోనైనా సరే సమానహోదాలో సంప్రతింపులు చేసి, జాతీయ ప్రభుత్వాన్ని స్థాపించడంలో సహాయం చేస్తుంది.

ఇదీ లీగ్ తీర్మానం. దీనినిబట్టి ముస్లింలీగ్ నాయకులు దేశాన్ని నేడు ఆవరించిన ప్రమాదాన్ని గుర్తించడం లేనట్లు స్పష్టపడుతూంది. బ్రిటిషు ప్రభుత్వం గ్యారంటీ చేస్తేనే యితర పార్టీలతో సంప్రతింపులకు అవకాశం వుంటుందని చెప్పడం ప్రభుత్వానికి దాసోహం చెయ్యడమే. జాతీయైక్యత ద్వారా కాంగ్రెసు యిచ్చే గ్యారంటీకంటే బ్రిటిషు ప్రభుత్వం యిచ్చే గ్యారంటీ యెక్కువ నమ్మదగినదని ముస్లిమ్ లీగ్ నాయకుల అభిప్రాయమని స్పష్టమవుతోంది. దేశం యొక్క ప్రధాన జాతీయ సంస్థ అయిన కాంగ్రెసు యొక్క నాయకులు జైళ్ళలో వున్నారు. దాని తరువాత పెద్ద సంస్థ ముస్లింలీగ్ ప్రభుత్వమువైపు గ్యారంటీ కొరకు ఎదురుచూడక, చొరవతీసికొని కాంగ్రెసుతో రాయబారాలు ప్రారంభించి జాతీయైక్యతకు కృషి చేయాలి. అలాంటి ఐక్యత యేర్పడడానికి సాధారణ కాంగ్రెసువాదులు, ముస్లిం ప్రజలు ఒత్తిడి చేయాలి.

...Rajagopala Rao and Printed by The Popular Printers, Governorpet - Bezwada.

END OF ISSUE